APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## మొగిలయ్యకు అండగా ఉంటాం: కేటీఆర్



హైదరాబాద్: పద్మశ్రీ అవార్డు గ్రహీత, జానపద కళాకారుడు దర్శనం మొగిలయ్యకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హామీ ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను మొగిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు కంటి చూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బంది పడుతున్నానని కేటీఆర్‌కు తెలియజేశారు. చికిత్సకు సంబంధించి పూర్తి బాధ్యత తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం తనకు కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించగా... రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి కేటీఆర్ మాట్లాడారు. మొగిలయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం తల్లితో కలిసి రోడ్డెక్కిన కవిత కుమారుడు




2లో..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | ఆదివారం, 19 అక్టోబర్ 2025, | సంపుటి : 17 | సంచిక : 52 | పేజీలు 12 | వెల : 5/-

# బీసీల కోసం ఒక్క గొంతుకై




## రాష్ట్రవ్యాప్తంగా బంద్ విజయవంతం

- అధికార పార్టీ సహా అన్ని పక్షాల మద్దతు
- పాల్గొన్న మంత్రులు, ఇతర పార్టీల నాయకులు
- ఉదయం నుంచే ఎక్కడికక్కడ ధర్నాలు, మానవహారాలు
- నిలిచిన బస్సులు.. వ్యాపార, వాణిజ్య సంస్థల మూసివేత

02



# పాపాల పుట్ట పగులుతోంది

## గత పాలకుల అవినీతి, అక్రమాలను వారి కుటుంబ సభ్యులే బయటపెడుతున్నారు

- టీజీపీఎస్సీ ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్నాం
- తల్లిదండ్రుల బాగోగులు చూడకుంటే వేతనంలో కోత
- 10-15% వారి ఖాతాల్లో వేస్తాం
- గ్రూప్-2 అధికారుల నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 18:** గతంలో పాలకులు ఏ విధంగా దోపిడీ, అవినీతి చేశారో.. వారి కుటుంబసభ్యులే చెబుతున్నారు... ఆ కుటుంబ పాపాల పుట్ట పగులుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు వారంతా క్షేత్రస్థాయిలో సెంటిమెంటు రగిల్చి బతకాలనుకుంటున్నారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయలేదన్నారు. ప్రజాపాలనలో కొలువుల పండగలో భాగంగా హైదరాబాద్ శిల్పకళా వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రూప్-2 నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "జీవితంలో పుట్టినరోజు ఎంత ముఖ్యమో...ఉద్యోగ నియామక రోజూ అంతే. నియామక పత్రం అంటే నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల బాధ్యత, భవిష్యత్తు అప్పగిస్తున్నట్లు. కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న గ్రూప్-2 ఉద్యోగులు రానున్న 35 ఏళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి. తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలి. దీపావళికి 48 గంటల ముందే ఉద్యోగాలు పొందిన వారి తల్లిదండ్రులు, కుటుంబాల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం.

### సోషల్ మీడియాతో బురదజల్లే యత్నం

పదేళ్లు పరిపాలన చేసిన వారు కేసులు వేస్తూ నియామకాలకు అడ్డుపడుతున్నారు. అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియాలో పెట్టుబడులు పెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఫాంహౌస్‌లో ఎకరానికి రూ.కోటి పండించే విద్యను తెలంగాణ రైతులకు ఆనాటి పాలకులు ఎందుకు నేర్పలేదు. అప్పటి ప్రభుత్వంలో సీఎం, ఐటీ, ఆర్థిక, పంచాయతీరాజ్ శాఖల మంత్రులుగా

-మిగతా 2లో

## మెడిసిన్ చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్..

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 18:** తెలంగాణ: ప్రభుత్వ పోస్ట్-గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య విద్యకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎం సీ) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో కొత్తగా మరో 102 ఎండీ సీట్లు పెంచుతూ ఎన్‌ఎంసీ శుక్రవారం దేశవ్యాప్త జాబితాను విడుదల చేసింది.

## మైనర్ పిల్లలతో గుట్టు చప్పుడు కాకుండా..

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 18:** మత్తుపదార్థాల రవాణాలో స్మగ్లర్లు కొత్త పంథా అనుసరిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా చట్టపరంగా పెద్దగా శిక్ష పడే అవకాశం లేని మైనర్లను ఉపయోగించుకుని గంజాయి, హ్యాష్ ఆయిల్ వంటి డ్రగ్స్‌ను రవాణా చేయిసున్నారు.

02

### మల్లోజుల లొంగుబాటు వెనుక అనిల్ అంజు

## దంపతులు



### విప్లవం అంటే వ్యాపారం...

### విచారణలో మల్లోజుల వేణుగోపాల్..

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ సహా 61 మంది బుధవారం గాడ్చిరోలీలో లొంగిపోయారు. ఒక్క రోజు వ్యవధిలో శుక్రవారం ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సమక్షంలో భారీగా ఆయుధాలను వదిలివేస్తూ మరో కేంద్ర కమిటీ సభ్యుడు తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న, రూపేష్ సైతం 208 మందితో కలిసి లొంగిపోయారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడిన వాసుదేవరావు మల్లోజుల వేణుగోపాల్ రావు ఇరువురు కలిసి చర్చించుకొని ఆయుధాలు వదిలివేస్తున్నట్లు స్పష్టం చేశారు. మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగుబాటు కోసం ఛత్తీస్ గడ్, తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు పోటాపోటీ పడి అనేక వ్యూహాలు చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం పై వేణుగోపాల్ కు నమ్మకం పెరగడం మొదలు వేణు లొంగుబాటు వరకు నేను ఉన్నాను సోనూ దాదా అంటూ అభయ్, భూపతికి అభయ హస్తం అందించిన యువ మాజీ మావోయిస్టు దంపతులు అనిల్, అంజు చెప్పిన మాటల పై నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్ ప్రత్యేక కథనం..

02

# సొంత నిర్ణయాలతో చెడ్డపేరు తేవద్దు

- పథకాలను అమలు చేయటంలో నిర్లక్ష్యం వద్దు
- కొందరు ఉన్నతాధికారుల పనితీరులో మార్పు రాలేదు
- ప్రజలకు మేలు చేసే దస్త్రాలు ఆగిపోవడానికి వీల్లేదు
- సీఎంవో కార్యదర్శుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 18:** పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో ఉన్నతాధికారులు సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులకు ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా కొందరు ఉన్నతాధికారుల పనితీరులో మార్పు లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలసత్వం వీడాలని అన్నారు. అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. శనివారం ఉదయం సీఎం

-మిగతా 2లో



# రాజధాని బడి మెరవాలి

- ఓఆర్ఆర్ లోపలున్న 1,346 బడుల్లో..
- సౌకర్యాల కల్పనకు సర్కారు నిర్ణయం
- సుమారు రూ.3 వేల కోట్లు అవసరమని అంచనా

02

# పాపాల పుట్ట పగులుతోంది

-మొదటి పేజీ తరువాయి

ఎవరున్నారు? ఇప్పుడు ఆర్థిక, స్పీకర్, కార్మికశాఖ మంత్రిగా ఎవరున్నారు? గ్రామీణ ప్రాంతాలు, దళిత వాడల్లో పెరిగిన వారు అధికారంలో ఉన్నారు. సీతక్క, కొండా సురేఖ ప్రభుత్వంలో భాగస్వాములై ఉన్నారు. కానీ అప్పట్లో కరీంనగర్ పార్లమెంటు స్థానంలో ఓడిన పెద్దాయనకు ప్రణాళిక విభాగం వైస్‌ఛైర్మన్‌గా, ఎంపీగా ఓడిన మరొకరికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. 2017 గ్రూప్-2 తర్వాత 2023 వరకు మరో నోటిఫికేషన్ రాకపోవడానికి కారణం ఏమిటి? ఉమ్మడి రాష్ట్రంలో 2011లో గ్రూప్-1 నోటిఫికేషన్ వస్తే.. 2025లో ప్రకటన ఇచ్చి 20 రోజుల క్రితం 562 మందికి నియామకపత్రాలిచ్చాం. గత పాలకులు పరీక్షలు నిర్వహించలేదు. ప్రశ్నపత్రాలు పల్లీ, బఠాణీల్లా అమ్ముతున్నా పట్టించుకోలేదు. గురుకులాలు, వసతి గృహాల్లో కలుషిత ఆహారం తింటే పైశాచిక ఆనందం పొందుతున్నారు.

**త్వరలో గ్రూప్-3 నియామకాలు**

మట్టిలో మాణిక్యాలను టీజీపీఎస్సీ ద్వారా వెలికితీసి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షల సందర్భంగా ఎన్నోరకాల చిక్కులు సృష్టించారు. చౌకబారు విమర్శలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కో ఉద్యోగానికి రూ.2-3 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. ఎంపికైన నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు "మాకు గుడిసే లేదు. కోటి ఎప్పుడైనా చూశామా అని కంటతడి పెట్టుకున్నారు'. చిక్కుముళ్లు విప్పాలన్న సంకల్పంతో అడ్డంకులు అధిగమించి ఇదే వేదికగా నియామక పత్రాలు అందించాం. గ్రూప్-1లోని అభ్యర్థులు గ్రూప్-2లోనూ ఎంపికయ్యారు. గ్రూప్-2లో తదుపరి ర్యాంకులు వచ్చిన వారు ఉద్యోగాలు కోల్పోకుండా..తొలుత గ్రూప్-1 నియామకాలు పూర్తిచేశాం. ఆ తరువాతే గ్రూప్-2 ఇస్తున్నాం. త్వరలో గ్రూప్-3 నియామకాలు చేపడతాం. ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాది 60 వేల ఉద్యోగాలిచ్చాం.

**సొంతూరును అభివృద్ధి చేసుకోవాలి**

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా తల్లిదండ్రుల బాగోగులు చూడకుంటే ప్రతినెలా 10-15 శాతం వేతనం కోతపెట్టి వారి ఖాతాల్లో వేస్తాం. దీనికి సంబంధించి త్వరలో చట్టం తెస్తాం. దీని ముసాయిదాను కొత్తగా సచివాలయంలో చేరుతున్న ఏఎస్‌వోలతో రాయిస్తాం. ఇందుకోసం వారితో కమిటీ వేయాలని సీఎస్‌ను ఆదేశిస్తున్నా. ఉద్యోగాలు వచ్చిన తరువాత పెళ్లిచేసుకుని వెళ్లే ఆడబిడ్డలు అత్తమామల్ని చూసుకోవాలి. అత్తగారింటికి వెళ్లినా అమ్మానాన్నల బాగోగులు పట్టించుకోవాలి. ఇక అబ్బాయిలకు కట్నాలు, కార్లు వస్తాయి. అత్తమామలు తీపి అవుతారు..అమ్మానాన్నలు చేదవుతారు. అందరూ తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాలి. మీరు అధికారులైతే.. వారంతా రక్తం, శ్రమతో మిమ్మల్ని భుజాలపై మోశారు. మీ తల్లిదండ్రుల్ని మరవొద్దు. సహాయం కోసం మీ ఎదురుగా పేదలు నిలబడితే.. ఆ స్థానంలో మీ తల్లిదండ్రుల్ని ఊహించుకుని నిర్ణయాలు తీసుకోవాలి. సొంతూరును అభివృద్ధి చేసుకోవాలి" అని సీఎం ఉద్బోధించారు.

**తెలంగాణలో పదేళ్లు అధికారం చెలాయించి..నిరుద్యోగ సమస్య పరిష్కరించలేదు. నిజాం నవాబుతో పోటీపడి, అల్లుడిని అంబానీని...బిడ్డను బిర్లాను చేయాలని కలలు కంటూ పదేళ్లు పరిపాలించారు. నిద్రపోయేముందు గుండెల మీద చేయిపెట్టుకొని ఆత్మబలిదానాలతో సాధించిన తెలంగాణ లక్ష్యం ఏమిటో ఆలోచించి ఉంటే.. ఈ నియామకాలు ఏడెనిమిదేళ్ల క్రితమే జరిగేవి.**

**- సీఎం రేవంత్‌రెడ్డి**

# బీసీ రిజర్వేషన్ల కోసం తల్లితో కలిసి రోడ్డెక్కిన కవిత కుమారుడు




తెలంగాణ: 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ బంద్‌కు మద్దతుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ చౌరస్తాలో నిర్వహించిన మానవహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల పోరాటంలో తల్లి కవితతో పాటు ఆమె కుమారుడు ఆదిత్య కూడా రోడ్డెక్కారు. విదేశాల్లో చదువు పూర్తి చేసుకుని ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చిన ఆదిత్య.. బీసీల రిజర్వేషన్ల పోరాటానికి తన మద్దతును గట్టిగా వినిపించారు. 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే' అంటూ ప్లకార్డు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.

బీసీ రిజర్వేషన్ల కోసం కేవలం తమ తల్లి లేదా కొందరు నాయకులు మాత్రమే పోరాటం చేస్తే సరిపోదని.. ప్రతి ఇంటి నుంచి అందరూ బయటకు వచ్చి రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అవసరమని బీసీల రాజకీయ సాధికారతకు ఇది తప్పనిసరి ఆదిత్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వటం విచారకరమన్నారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆమె కోరారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. తెల్లవారుజాము నుంచే బీసీ సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు ఆర్టీసీ డిపోల ముందు బైఠాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీని ఫలితంగా లక్షలాది మంది ప్రయాణికులు, ఉద్యోగస్తులు తమ గమ్యస్థానాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్టీసీ బస్సులు రోడ్లపైకి రాకపోవడాన్ని ఆసరాగా తీసుకుని ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ప్రయాణికులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. సాధారణం కంటే అధిక ఛార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులను దోచుకుంటున్నారు. అత్యవసర సేవల్లో పనిచేసే సిబ్బంది సైతం ఉద్యోగాలకు వెళ్లేందుకు ప్రైవేట్ క్యాబ్‌లను ఆశ్రయిస్తుండగా.. అధిక ధరలు చూసి బెంబేలెత్తుతున్నారు.

హైదరాబాద్‌లోని ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్ల దందా ప్రయాణికులకు షాక్‌నిస్తోంది. ఉప్పల్ నుంచి హన్మకొండకు సాధారణ రోజుల్లో రూ. 300 వసూలు చేసే క్యాబ్ డ్రైవర్లు.. బంద్ కారణంగా ఏకంగా రూ.700 వరకు డిమాండ్ చేస్తున్నారు. ఇది దాదాపు డబుల్ కంటే ఎక్కువ ఛార్జీ. మరోవైపు నగరంలో ఇన్నాళ్లు ఆర్టీసీ ఉచిత ప్రయాణం పథకం కారణంగా ప్రయాణికులు లేక వెలవెలబోయిన ఆటోలకు, బంద్ కారణంగా ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ప్రయాణికుల రద్దీతో ఆటోలు ఫుల్ డిమాండ్‌తో నడుస్తున్నాయి, ఆటో డ్రైవర్లు సైతం ఇష్టానుసారంగా అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

# సొంత నిర్ణయాలతో చెడ్డపేరు తేవద్దు

-మొదటి పేజీ తరువాయి

నివాసంలో ముఖ్యమంత్రి కార్యాలయ(సీఎంవో) కార్యదర్శులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు.

**పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదు**

ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎంవో కార్యదర్శులను ఆదేశించారు. ప్రజల మేలు కోసం అమలుచేసే పనులకు సంబంధించి దస్త్రాలు ఏ కార్యాలయంలో కూడా ఆగిపోవడానికి, పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను త్వరగా విడుదల చేయించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా ఎంత చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు ఎన్ని వస్తాయో గుర్తించి వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఇకపై సీఎస్‌తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు పంపాలని స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఏయే పనులు ఏయే దశల్లో ఉన్నాయో అధికారులు ఆయనకు వివరించారు. సంక్షేమ పథకాల అమల్లో ఎక్కడైనా జాప్యం జరుగుతుందా అనేది శాఖలవారీగా వివరాలు సేకరించాలని సీఎం సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ముఖ్యమైన పథకాలు, అభివృద్ధి పనులు ఏదైనా ఒక ప్రాంతంలో ఆలస్యమవుతుంటే కారణాలను తెలుసుకుని వెంటనే పరిష్కరించి ప్రజలకు సత్వరం అందేలా సంబంధిత శాఖాధిపతులు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని సీఎస్‌కు స్పష్టం చేశారు.

# మైనర్ పిల్లలతో గుట్టు చప్పుడు కాకుండా..

హైదరాబాద్: మత్తుపదార్థాల రవాణాలో స్మగ్లర్లు కొత్త పంథా అనుసరిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా చట్టపరంగా పెద్దగా శిక్ష పడే అవకాశం లేని మైనర్లను ఉపయోగించుకుని గంజాయి, హ్యాష్ ఆయిల్ వంటి డ్రగ్స్‌ను రవాణా చేయిస్తున్నారు. ఒడిశా కేంద్రంగా సాగుతున్న ఈ చీకటి దందాను రాచకొండ పోలీసులు తాజాగా బట్టబయలు చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఒక 17 ఏళ్ల బాలుడు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు తనిఖీ చేశారు. ఆ బాలుడి నుంచి రూ. 1.15 కోట్ల విలువైన 5.1 కిలోల హ్యాష్ ఆయిల్‌ను రాచకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలుడిని జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద జువెనైల్ కేంద్రానికి తరలించారు.

రాచకొండ కమిషనరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ సుధీర్‌బాబు ఈ వివరాలు వెల్లడించారు. సీపీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మాడుగుల మండలానికి చెందిన ఈ బాలుడు ఏవోబీ (ఆంధ్ర-ఒడిశా బోర్డర్) ప్రాంతంలో కూలి పనికి వెళ్లినప్పుడు ఒడిశాకు చెందిన గంజాయి స్మగ్లర్ దేబేంద్ర జోడియా అలియాస్ శ్రీనుతో పరిచయమయ్యాడు. చదువురాని నిరుపేద పిల్లలను లక్ష్యంగా చేసుకుని దేబేంద్ర డబ్బు ఆశచూపి వారిని తన ఏజెంట్లుగా మలచుకునేవాడు. స్మగ్లింగ్ కోసం ప్రతి ఒక్క మైనర్‌కు ఒక్కో సెల్‌ఫోన్ ఇచ్చి మారుమూల ప్రాంతంలో ఉంటూనే వారికి దిశానిర్దేశం చేసేవాడు. ఇదే విధంగా ఈ బాలుడితో గతంలో విశాఖపట్నం, విజయవాడ వంటి పలు ప్రాంతా లకు హ్యాష్ ఆయిల్ సరఫరా చేయించాడు. ఈ నెల 15న స్కూల్‌బ్యాగ్‌లో 5.1 కిలోల హ్యాష్ ఆయిల్ ఉంచి బాలుడికి అప్పగించాడు. బుధవారం ఉదయం ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో భుజాన బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపిం చిన బాలుడిని మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఈ డ్రగ్స్ సరఫరా దందా వెలుగులోకి వచ్చింది. బాలుడు, దేబేంద్ర జోడియా అలియాస్ శ్రీనుపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రధాన స్మగ్లర్ దేబేంద్ర కోసం గాలిస్తున్నారు. మైనర్లను ఈ చీకటి దందాలోకి లాగుతున్న విషయంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీల కోసం ఒక్క గొంతుకై

హైదరాబాద్: రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కావాలన్న డిమాండ్‌తో శనివారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి(జేఏసీ) పిలుపుతో చేపట్టిన ఈ నిరసనలకు సబ్బండవర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున పీసీసీ అధ్యక్షుడితోపాటు.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఆయా ప్రాంతాల్లో ప్రత్యక్ష నిరసనలు చేపట్టారు. భారత రాష్ట్ర సమితి, భాజపా, సీపీఐ, సీపీఎం, తెజస తదితర రాజకీయ పార్టీలు, బీసీల్లోని వివిధ కుల సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపాయి. ప్రజా సంఘాలు, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులూ బంద్‌లో పాల్గొన్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ముందే సెలవు ప్రకటించడంతో విద్యాసంస్థలు తెరుచుకోలేదు. వ్యాపార, వాణిజ్య సంస్థలు, సినిమాహాళ్లను మూసివేశారు. బంద్‌లో పాల్గొన్న ప్రధాన రాజకీయ పార్టీల నేతల పరస్పర విమర్శలతో రాజకీయం వేడెక్కింది. ఉదయం వేళ కొన్నిచోట్ల పెట్రోల్‌బంకులు, హోటళ్లను తెరిచి ఉంచడంతో స్వల్ప ఉద్రిక్తతలు తలెత్తాయి. నల్లకుంట రోడ్డులో తెరిచి ఉంచిన పెట్రోలు బంకుపై నిరసనకారులు దాడి చేశారు. కొన్ని దుకాణాలపైనా రాళ్లు రువ్వారు.

**ఉదయం నుంచే నిరసనలు**

బీసీ సంఘాల నేతలు, పార్టీల నాయకులు ఉదయం నుంచే ధర్నాలు, మానవహారాలు, ర్యాలీలతో నిరసనలకు తెర తీశారు. ఆర్టీసీ డిపోలు, బస్టాండ్లకు చేరుకుని ధర్నాలు చేశారు. 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ నినాదాలతో హోరెత్తించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రహదారులన్నీ మధ్యాహ్నం వరకు నిర్మానుష్యంగా మారిపోయాయి.

**మద్దతుగా నిలిచిన మంత్రులు**

రాష్ట్ర మంత్రులు పలువురు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సత్తుపల్లిలో నిర్వహించిన బంద్, ర్యాలీలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే రాగమయితో కలిసి పాల్గొన్నారు. దేవాదాయ, అటవీశాఖల మంత్రి కొండా సురేఖ సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, శాట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి బైఠాయించారు. ముషీరాబాద్ డిపో-2 వద్ద మంత్రి వాకిటి శ్రీహరి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి, ఆమన్‌గల్లులో పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.

**ప్రయాణికుల ఇక్కట్లు**

దీపావళి కావడం, వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో చాలా మంది ప్రయాణాలు పెట్టుకున్నారు. బస్టాండ్లకు చేరుకున్నాక బస్సులు లేకపోవడంతో ఇబ్బంది పడ్డారు. బస్సులు నిలిచిపోవడంతో హైదరాబాద్‌లో మెట్రో రైళ్లలో రద్దీ పెరిగింది. మరోవైపు ప్రైవేట్ క్యాబ్‌లలో ఛార్జీలు భారీగా పెంచారు. అదనంగా 50 నుంచి 100 శాతం వరకు వసూలు చేశారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత సిటీ బస్సులు స్వల్పసంఖ్యలో రోడ్డెక్కాయి. బస్సులు లేకపోవడంతో ఉదయం నుంచీ ప్రధాన రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి.

**మధ్యాహ్నం బస్సుల పునరుద్ధరణ**

ఆర్టీసీ అధికారులు మధ్యాహ్నం నుంచి బస్సుల్ని పునరుద్ధరించారు. హైదరాబాద్‌లో, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో మధ్యాహ్నం నుంచి షాపులు తెరుచుకున్నాయి. శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి దూరప్రాంత బస్సులు, మూడు గంటల నుంచి సిటీ బస్సుల్ని ఆర్టీసీ నడిపించింది.

ఉదయం వేళ జిల్లాల నుంచి బస్సులు రాకపోవడంతో సిటీ బస్సులనే కొన్ని జిల్లాలకు పంపించారు. ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల నుంచి ఖమ్మం, నల్గొండ, సూర్యాపేటల వైపు.. ఆరాంఘర్ నుంచి మహబూబ్‌నగర్ వైపు, ఉప్పల్ నుంచి వరంగల్ వైపు.. జేబీఎస్ నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు బస్సులు తిప్పారు. హైదరాబాద్‌లో మధ్యాహ్నం తర్వాత దుకాణాలు, షాపింగ్ మాళ్లు తెరుచుకోవడంతో పండగ షాపింగ్ కోసం ప్రజలు రోడ్లపైకి వచ్చారు. బాణసంచా దుకాణాలు, వ్యాపార కేంద్రాలు సాయంత్రానికి కిక్కిరిసిపోయాయి. వాహనాల రద్దీతో రోడ్లపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

# రాజధాని బడి మెరవాలి

## ఓఆర్ఆర్ లోపలున్న 1,346 బడుల్లో.. సౌకర్యాల కల్పనకు సర్కారు నిర్ణయం సుమారు రూ.3 వేల కోట్లు అవసరమని అంచనా

హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధితోపాటు...ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పేద, దిగువ మధ్య తరగతి, మధ్య తరగతి పిల్లలు చదువుకునే స్థాయిలో సకల సౌకర్యాలు కల్పించాలనే నిర్ణయానికొచ్చింది. అవసరమైన చోట బడులను విస్తరించాలని భావిస్తోంది.

రాజధాని పరిధిలో కార్పొరేట్, ప్రైవేటు బడుల్లో భారీ ఫీజులు తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయి. ఈ నేపథ్యంలో దిల్లీ తరహాలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి, నాణ్యమైన విద్యకు చిరునామాగా మార్చడం ద్వారా తల్లిదండ్రులను ఆకర్షించాలని, తద్వారా వారిపై ఫీజుల భారం తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఆ దిశగా బడుల రూపురేఖలు మార్చాలని, క్రీడా మైదానం, ల్యాబ్‌లు, గ్రంథాలయాలు ఇలా..అన్ని వసతులు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఆదేశించారు. ఆ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

**సీఎం ఆదేశాలతో సర్వే పూర్తి**

సీఎం ఆదేశాలతో..పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్.. సీఆర్‌పీ(క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్)లతో సర్వే జరిపించారు. ఓఆర్ఆర్ లోపల(హైదరాబాద్ పూర్తిగా, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు పాక్షికంగా) ఉన్న బడులకు పక్కా భవనం ఉందా, ఎంత స్థలం ఉంది, ఎటువంటి సౌకర్యాలున్నాయి, విస్తరణకు అవకాశాలున్నాయా..తదితర వంద ప్రశ్నలతో సమాచారం సేకరించారు. శుక్రవారం నాటి సీఎం సమీక్షలో.. విద్యాశాఖ అధికారులు రాజధానిలోని పాఠశాలల పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు దాదాపు రూ.3 వేల కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. స్పందించిన సీఎం... ఆ దిశగా చర్యలు వేగవంతం చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం(2026-27) నుంచి కొత్త పాఠశాలలు కూడా ఏర్పాటుచేసి నర్సరీ నుంచి తరగతులను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

# స్కూళ్లోనే విద్యార్థులకు పాలు, టిఫిన్, భోజనం



తెలంగాణ: అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా శాఖ మీద ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఉచితంగా మెరుగైన విద్య అందించేదుకు అనేక సంస్కరణలు అమలు చేస్తోంది. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా గురుకులాలను ఏర్పాటు చేస్తోన్న సంగతి తెలిసిందే. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 78 యంగ్ ఇండియా గురుకులాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం భారీగా నిధులు ఖర్చు చేయబోతుంది. ఈక్రమంలో తాజాగా సీఎం రేవంత్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం కోసం ప్రత్యేక పాఠశాలలను తీసుకురాబోతున్నారు. తెలంగాణలో నర్సరీ నుంచి 4వ తరగతి వరకు విద్యార్థుల కోసం.. రేవంత్ సర్కార్ ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేయబోతుంది. వీటిల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఉదయం పాలు, టిఫిన్, మధ్యాహ్న భోజనం అన్ని బడిలోనే అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ పాఠశాలలను ప్రారంభించాలని తెలిపారు.ముందుగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పట్టణ ప్రాంతాలపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ అధికారులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్ల మాదిరి తీర్చిదిద్దాలని, ఆట స్థలాలు, మంచి వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. అలానే సరైన సౌకర్యాలు లేని బడులను గుర్తించి.. వాటిని ప్రభుత్వ స్థలాల్లోకి తరలించి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో శుక్రవారం రాత్రి విద్యాశాఖ మీద నిర్వహించిన ఈ సమీక్షలో పలువురు విద్యాశాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ పాఠశాలలను అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి వార్షిక ప్రగతికి సంబంధించిన నివేదికను సీఎం రేవంత్‌కి అందజేశారు.

# విప్లవం అంటేే వ్యాపారం... విచారణలో మల్లోజుల వేణుగోపాల్..








మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ సహా 61 మంది బుధవారం గాడ్చిరోలీలో లొంగిపోయారు. ఒక్క రోజు వ్యవధిలో శుక్రవారం ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సమక్షంలో భారీగా ఆయుధాలను వదిలివేస్తూ మరో కేంద్ర కమిటీ సభ్యుడు తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న, రూపేష్ సైతం 208 మందితో కలిసి లొంగిపోయారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడిన వాసుదేవరావు మల్లోజుల వేణుగోపాల్ రావు ఇరువురు కలిసి చర్చించుకొని ఆయుధాలు వదిలివేస్తున్నట్లు స్పష్టం చేశారు. మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగుబాటు కోసం ఛత్తీస్ గడ్, తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు పోటానుపోటీ పడి అనేక వ్యూహాలు చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం పై వేణుగోపాల్ కు నమ్మకం పెరగడం మొదలు వేణు లొంగుబాటు వరకు నేను ఉన్నాను సోనూ దాదా అంటూ అభయ్, భూపతికి అభయ హస్తం అందించిన యువ మాజీ మావోయిస్టు దంపతులు అనిల్, అంజు చెప్పిన మాటల పై నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్ ప్రత్యేక కథనం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** హర్యానా లోని జింద్ జిల్లా మండి కలాన్ గ్రామానికీ చెందిన ఆసిన్ రాజారాం, రాజ్ బాల దంపతుల మొదటి సంతానం ఆసిన్ అనిల్. కుటుంబ పోషణ కోసం కుట్టు మిషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న అత్యంత నిరుపేద ముస్లిం కుటుంబం వారిది. 1998లో ఆసిన్ అలియాస్ అనిల్ 6వ తరగతి చదువుతున్న సమయంలో పలు యూనివర్సిటీల నుండి విద్యార్థులు గ్రామంలోకి వచ్చి రోజు పాటలు పాడటం, ప్రదర్శనలు చేయడం, తిరుగుబాటు గురించి చెప్పడం జరిగేది అని అన్నారు. ఆంగ్లేయుల పై భగత్ సింగ్, చంద్రశేఖర్ అజాద్ చేసిన నాటి పోరాటం గురించి చెబుతు భారత్ ప్రభుత్వం పై పోరాటం చేయాలని చెప్పేవారు అని అన్నారు. సంపూర్ణ అవగాహన లేకా వారి మాటలకు పాటలకు ఆకర్షితుడైన అనిల్ బాల్యం నుంచే మావోయిస్టుల కోసం పని చేస్తూ ఆర్య సమాజ్ కేంద్రంగా స్వామి అగ్నివేశ్ కు సేవలు అందించారు. 1998లో మొదట బాల దస్తా, 2001 జాగ్రూక్ చహతర్ మోర్చా స్టేట్ కమిటీ మెంబర్, 2004 పార్టీ సభ్యుడిగా, 2005 అండర్ గ్రౌండ్, 2006 అబూజ్ మడ్, 2006, 2011 వరకు ప్రభాత ప్రెస్ దండకారణ్యం, 2011-13 కంపెనీ 10 పి.ఎల్.జి.ఏ గాడ్చిరోలీ, 2013-2018 ఒరిస్సా జన్ సంగ్రామ్ ప్రెస్ సెక్రటరీ, 2018 నుండి 2024 హిమాచల్ ప్రదేశ్ లో గురుదీప్ సింగ్ పేరుతోగుంట 2024 సెప్టెంబర్ లో సరెండర్ అయ్యారు. అనిల్ జీవిత భాగస్వామి అంజు 2006లో మావోయిస్ట్ పార్టీలో చేరి ఛత్తీస్ గడ్ రహి దళంలో 2009వరకు అనంతరం 2009 నుండి 12 వరకు జనతన సర్కార్ పాఠశాలలో టీచర్ గా, 2012 నుండి 13 వరకు గాడ్చి రోలీలో చేశారు. మావోయిస్ట్ కమాండర్ దినకర్ కు సహాయకుడిగా, మల్లోజుల వేణుగోపాల్ రావు సహా పలువురు ప్రముఖ మావోయిస్టుల వద్ద ఆసిన్ అనిల్, అంజులు ప్రియ శిష్యులుగా ఉన్నట్లు వారి సమక్షంలో విప్లవ సంప్రదాయం ప్రకారం వివాహం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం అక్టోబర్ లో మహారాష్ట్ర గాడ్చిరోలీ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు ప్రభుత్వం, పోలీస్ శాఖ అందించిన సహకారం మరువలేనిదని అని అన్నారు. ఆపరేషన్ కగార్ లో అమాయక గిరిజనులు సమిధలుగా మారుతున్నారని మావోయిస్టులు తమ రక్షణ కోసం మాత్రమే అడవిని స్థావరంగా చేసుకొని సమాజంలో వచ్చిన మార్పులను గిరిజనులకు తెలియకుండా జాగర్తలు తీసుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో కొందరు మావోయిస్టుల కోసం మాట్లాడుతు గిరిజనుల పై ప్రేమ ప్రదర్శిస్తూ ఉన్నారు అని వారికి నిజంగా గిరిజనులు సమస్యలు తెలియవు. తుపాకులతో మాత్రమే మార్పు తేవడం జరుగుతుందని చైనా సిద్ధాంతంతో మాతృదేశంలో అలజడులు సృష్టించే ఆనవాయితీకి అమాయకులు బలి అవుతుండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీదైన వాహనాలు, మోటార్ సైకిళ్ల పై గిరిజన ప్రాంతాలను సందర్శించే ఆధునిక చే గువేరాలకు ఆయుధం పట్టి అడవిలో అనుక్షణం భయం గుప్పెట్లో బ్రతుకుతున్న బ్రతుకుల గురించి తెలియదు. అడవిలో అమరత్వం పొందుతున్న వారి పై లాభం పొందుతుంది నూరుశాతం పట్టణ ప్రాంతాలకు చెందిన అర్బన్ మావోయిస్టులు అని మావోయిస్ట్ ఉద్యమానికి మద్దతు పేరుతో తమ విద్య, పార్టీ నిధుల పై ఆధారపడి మేధోపరమైన భవిష్యత్తు నిర్మించుకున్నారని తద్వారా వారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నేడు గుర్తింపు పొందారని ఆస్తులు అధికారంలో కుబేరులుగా ఎదిగిన అత్యధికులు తెలంగాణ వారే అన్నారు. దేశ యువతకు ఒక మాట చెప్పాలని హింస మరియు ప్రతి హింస అనేది ఒక విష వలయం అని, వేలాది మంది అమాయక ప్రజల మరణానికి దారితీస్తుంది కుట్రలతో నిండిన ఉద్యమం, విప్లవం అని విప్లవం ఇప్పుడు ఒక వ్యాపారం అని చెప్పారు. నేను 26 సంవత్సరాలు మావోయిస్టు ఉద్యమానికి అంకితం ఆయను మా అమూల్యమైన సమయం నా యవ్వనం అంతా అడవిలోనే గడిచింది. మానవ నాగరికత హింసతో నిండి వివరించలేని స్థితికి ఇప్పుడు చేరుకుంది, సామాజిక మార్పుకు హింస ఆధారం కాకూడదు. భారత రాజ్యాంగం మన రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక సమస్యలను పరిష్కరించగలదు, రాజ్యాంగం ఇప్పుడు మన సామాజిక జీవితానికి మార్గదర్శకంగా ఉంది అందుకే మా దంపతులు నేడు ఈ సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాగిస్తున్నాం, మాలాగే అందరూ బ్రతకాలని కోరుకుంటున్నాం. లొంగిపోయిన మావోయిస్టులకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కలిపిస్తున్న పునరావాసం స్వయం ఉపాధి అవకాశాలు గురించి సోనూ దాదాకు లేఖ రాయడం జరిగింది. తన లొంగుబాటు యొక్క అవసరం గురించి చెప్పడం తన నేతృత్వంలో వందలాది మంది మావోయిస్టులు లొంగిపోవడం మార్పు అని మార్పు అంటే విప్లవం అని ఇది నిజమైన విప్లవం అన్నారు. సోనూ దాదా విప్లవ చరిత్రలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారు అని సోనూ దాదా సిదం దంపతులు నవశేకం విప్లవ పితామహులు అని అన్నారు.

# సీల హక్కుల కోసం ఎల్కతుర్తి కదిలింది సిపిఐ మద్దతుతో బంద్ ఘనవిజయం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 18:**

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల పిలుపు మేరకు జరిగిన బంద్‌కు సిపిఐ పార్టీ మద్దతు తెలిపింది ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో అన్ని వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, వైన్ షాపులు, వివిధ రకాల దుకాణాలు మూసివేయబడ్డాయి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆగస్టు 31న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించి గవర్నర్‌కి పంపినప్పటికీ, ఇప్పటికీ ఆ బిల్లు పెండింగ్లో ఉందని సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు గవర్నర్ ఆమోదం ఆలస్యం కావడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన రిజర్వేషన్ అందడం లేదని వారు విమర్శించారు హైకోర్టు మరియు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 50 శాతం రిజర్వేషన్ పరిమితిని దాటకూడదనే కారణంతో పంచాయతీ ఎన్నికలు నిలిపివేయబడిన నేపథ్యంలో, బీసీలకు అన్యాయం జరుగుతోందని సిపిఐ మండల సమితి పేర్కొంది ఈ సందర్భంగా సిపిఐ మండల సమితి గవర్నర్ తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపాలని తద్వారా కేంద్ర ప్రభుత్వం రాజ్యసభ లోకసభల్లో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరు రాములు, కర్రె లక్ష్మయ్య, జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్, దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్, తండ ముండయ్య, వేముల కృష్ణకర్, ఎంజల పోశయ్య, మర్రి విజయ్ భాషిక, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు





# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**బీసీలందరూ ఐక్యతతో కలిసి మన హక్కులను మనం సాధించుకోవాలి**

**టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ డిమాండ్**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

**అక్టోబర్ 18**



హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ శనివారం ఓ ప్రకటన తెలియజేశారు బీసీ రిజర్వేషన్ బందు లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు వామపక్ష పార్టీలు మద్దతు తెలిపిన అప్పటికి రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో మా వంతు మద్దతు తెలుపుతున్నామని బీసీ లందరూ ఐక్యతతో కలిసి మన హక్కులను మనం సాధించుకోవాలని కోరారు బీసీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేపట్టారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తే సహించేది లేదని వారు మండిపడ్డారు బిసి 42% రిజర్వేషన్ తలపెట్టిన బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అందుకుగాను ఎల్కతుర్తి మండలంలోని వాణిజ్య వ్యాపార సంస్థలు స్కూలు కాలేజీలు స్వచ్ఛందంగా రైతు సంఘం తరఫున బందుకు పిలుపునిస్తూ బంధు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని ఈ సందర్భంగా రైతు రక్షణ సమితి హన్మకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగ్ భాస్కర్ తెలియజేశారు బీసీ రిజర్వేషన్ బీసీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కృషి చేయాలని కోరారు

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే: - మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు, మున్సిపల్ కమిషనర్ గారితో కలిసి ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యతను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు వంటి నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే రీ-వర్క్ చేయించి బాధ్యత వహింపజేస్తామని తెలిపారు. సమావేశంలో మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం, శానిటేషన్ సమస్యలు, పనుల పురోగతి వంటి అంశాలు చర్చించబడ్డాయి. ఎల్లారెడ్డి బస్టాండ్ పరిసరాల్లో శానిటేషన్ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకున్నట్లు గుర్తించి, సంబంధిత అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రత పనులను సకాలంలో, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులపై కూడా సమీక్ష జరిగింది. పనుల ఆలస్యానికి కారణమైన అంశాలను అధికారులతో చర్చించి, తక్షణమే వాటిని పరిష్కరించాలన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన అన్ని అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల మద్దతుతో

# కొనసాగిన రాష్ట్ర బంద్!

- అన్ని రంగాల సేవలు నిల్చిపోవడం - తో స్థంభించిన జనజీవనం - రవాణావ్యవస్థపై బంద్ తీవ్ర ప్రభావం - ఆర్టీసీ డిపోల ముందు ధర్నాలు - బీసీల రిజర్వేషన్ల పోరాటానికి ఏక తాటిపైకి అన్ని రాజకీయపార్టీలు - సెలవు ప్రకటించిన ప్రైవేట్ విద్యా సంస్థలు. అన్ని పరీక్షలు వాయిదా - బీసీ చట్టాలు రూపొందించిన పార్టీలు రోడ్డెక్కడం విడ్డూరం.బీఆర్ఎస్ - రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచనల మేరకు పటిష్టమైన బందోబస్తు



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే న్యాయమైన డిమాండ్ తో బీసీ ఐకాస (బీసీ జేఏసీ) తలపెట్టిన రాష్ట్ర బంద్ తెలంగాణ వ్యాప్తంగా విజయవంతంగా ముగిసింది అత్యవసర సేవలు మినహా, అన్ని రంగాల సేవలు నిలిచిపోవడంతో రాష్ట్రంలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఉదయం 4 గంటల నుంచే బంద్ మొదలై రాష్ట్రవ్యాప్తం గా శాంతియుతంగా కొనసాగింది.



**బీసీల రిజర్వేషన్ల పోరాటానికి ఏక తాటిపైకి అన్ని రాజకీయ పార్టీలు**

తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మద్దతు ప్రకటించాయి. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎంలతో పాటు అనేక విద్యార్థి, ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు వంటి సంస్థలు కూడా బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపాయి.బీసీ చట్టాలు రూపొందించిన పార్టీలు రోడ్డెక్కడం విడ్డూరం.బీఆర్ఎస్ కాంగ్రెస్ తరపున పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోని వివిధ డిపోలవద్ద ఆందోళనల్లో పాల్గొన్నారు బీసీలకు 42% రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ భవన్ నుంచి వెళ్లి నిరసనల్లో పాల్గొనగా, బీజేపీ నేత ఈటల రాజేందర్ జేబీఎస్ వద్ద నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధర్నాలో పాల్గొని, చట్టాలు చేయాల్సిన పార్టీలు రిజర్వేషన్ల కోసం రోడ్డెక్కడం విడ్డూరమని విమర్శించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కూడా ఖైరతాబాద్‌లో మానవహారం నిర్వహించి మద్దతు తెలిపారు.రవాణావ్యవస్థపై బంద్ తీవ్ర ప్రభావం ఆర్టీసీ డిపోల ముందు ధర్నాలు బంద్ ప్రభావం రవాణా వ్యవస్థపై తీవ్రంగా పడింది. ఉదయం నుంచే బీసీ సంఘాల నాయకులు ఆర్టీసీ డిపోల ముందు ధర్నాలు చేయడంతో, హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి జిల్లా కేంద్రాలైన నల్లగొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, కొత్తగూడెం డిపోల నుంచి ఒక్క బస్సు కూడా బయటకు రాలేకపోయింది.ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.



**సెలవు ప్రకటించిన ప్రైవేట్ విద్యా సంస్థలు. అన్ని పరీక్షలు వాయిదా!**

బంద్‌కు మద్దతుగా ప్రైవేట్ విద్యా సంస్థలు సెలవు ప్రకటించాయి. అంతేకాక, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పరిధిలో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రకటించారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు కూడా స్వచ్ఛందం గా మూతపడ్డాయి. ఏపీ సీపీఐ కూడా ఈ బంద్‌కు మద్దతు తెలిపింది.

**రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచనల మేరకు పటిష్టమైన బందోబస్తు**

రాష్ట్రడీజీపీ శివధర్ రెడ్డిశాంతియుత బంద్‌కు సూచనలిచ్చిన నేపథ్యంలోఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాష్ట్రవ్యాపితంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు చేశారు. బంద్‌ను శాంతియుతంగా నిర్వహించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అత్యవసర సర్వీసులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

# బీసీ బంద్ వేళ తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం!

- బీసీ రిజర్వేషన్ల కులగణన సర్వే - వివరాలు పబ్లిక్ డొమైన్ లోకి? - ఇవాళ బంద్ లో పాల్గొన్న మంత్రి - వాకిటి శ్రీహరి సంచలన వ్యాఖ్యలు - కాంగ్రెస్ ప్రభుత్వంచేపట్టినకులగణన సర్వేతోనే బీసీల లెక్కలు తేలాయి - డెడికేషన్ కమిషన్, బీసీ కమిషన్, ఎంపిరికల్ డేటా పబ్లిష్ చేస్తాం! - కులగణన వివరాలు పబ్లిక్ ప్రకటన కోసం ప్రతిపక్షాల డిమాండ్!- బీసీరిజర్వేషన్లపై హైకోర్టు,సుప్రీంకోర్టు ల్లో న్యాయపోరాటం చేస్తున్నాం! - కొండా సురేఖ అంశం చూపుతూ బీసీ రిజర్వేషన్లఅంశంతక్కువ చెయ్యొద్దు

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**




బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయందిశగా అడుగులువేస్తోందా? ఇన్నాళ్లు బహిర్గతం చేయని కులగణన సర్వే వివరాల్ని ప్రభుత్వం బహిర్గతం చేయబోతోందా?తాజాగా మంత్రి వాకిటి శ్రీహరి చేసిన వ్యాఖ్యలు ఆసక్తిగా మారాయి. డెడికేషన్ కమిషన్ రిపోర్టును ప్రభుత్వం బయటపెట్టలేదని, నిజంగానే కాంగ్రెస్?కు చిత్తశుద్ధి ఉంటే ఈ వివరాలు బయటపెట్టేవాళ్లు కదా అని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ మంత్రి వాకిటి శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే డెడికేషన్ కమిషన్, బీసీ కమిషన్, ఎంపిరికల్ డేటా అంతా పబ్లిష్ చేస్తామన్నారు. ఇవాళ బీసీ బంద్?లో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎంపిరికల్ డేటా వివరాలు బయటపెట్టకపోవడానికి కొన్ని ఆంక్షలు ఉన్నాయని ఎవరూ అడ్డంకులు సృష్టించకూడదనే ఈ వివరాలు పబ్లిక్ డొమైన్?లో ఇంత కాలం పెట్టలేదన్నారు. కానీ కోర్టుల్లో సమర్పించిన వివరాలతోనే ఇన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పారు. మా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం ఎవరికీ లేదన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంచేపట్టినకులగణన సర్వేతోనే బీసీల లెక్కలు తేలాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేతోనే తెలంగాణలో బీసీల లెక్కలు తేలాయని వాకిటి శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లు ఇవ్వదని బీజేపీ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం అని తెలిసినా కాంగ్రెస్ రాష్ట్ర విభజన చేసిందని గుర్తు చేశారు.

**కొండా సురేఖ అంశం చూపుతూ బీసీ రిజర్వేషన్లఅంశంతక్కువ చెయ్యొద్దు**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఉద్యోగాలు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టుకు వెళ్లినట్లు తాము బీసీ రిజర్వేషన్ల విషయంలో చేయడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విచారణకు స్వయంగా డిప్యూటీ సీఎం, బీసీ మంత్రులం హాజరయ్యామని ఇలాంటిది చరిత్రలో ఎక్కడైనా జరిగిందా? అని ప్రశ్నించారు.

**బీసీరిజర్వేషన్లపై హైకోర్టు,సుప్రీంకోర్టు లో న్యాయపోరాటం చేస్తున్నాం!**

బీసీరిజర్వేషన్లపై హైకోర్టు,సుప్రీంకోర్టు లో న్యాయపోరాటం చేస్తున్నామని బీసీలకు న్యాయం జరిగే ఇంత మంచి అవకాశం మళ్లీ మళ్లీ రాదని మంత్రినై ఉండి కూడా రెండు రోజుల పాటు తాను హైకోర్టులోనే ఉన్నానని చెప్పారు. కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లాల్సింది కాదని ఈ అంశాన్ని బీసీ రిజర్వేషన్లకు ముడిపెట్టవద్దన్నారు. ఇది వేరే విషయం అని ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటున్నారని చెప్పారు. కొండా సురేఖ అంశాన్ని చూపుతూ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తక్కువ చేయొద్దన్నారు.

**కులగణన వివరాలు పబ్లిక్ ప్రకటన కోసం ప్రతిపక్షాల డిమాండ్!**

రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ శాఖ ద్వారా నిర్వహించిన కులగణన లెక్కల కోసం ప్రతిపక్షాలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. కులగణన వివరాలు బయటపెట్టాలని కోరుతున్నాయి. అయితే ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశామని ఈ వివరాలతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రలు పన్నాయని అధికార కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా ఆరోపిస్తోంది. కులగణన వివరాలు బహిర్గతం చేస్తే వ్యక్తుల వ్యక్తిగత ప్రైవసీకి భంగం కలుగుతుందని అందువల్లే పూర్తి వివరాలు పబ్లిక్ డొమైన్?లో ఉంచకుండా అందులోని సారాంశాన్ని మాత్రమే వెల్లడించామని వాదిస్తోంది.

**ఐతే తాజా పరిణామాల నేపథ్యంలో**

ఈ వివరాలను పబ్లిక్ డొమైన్?లో ఏమైనా ఉంచబోతోందా? వాకిటి శ్రీహరి వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమా? అనే చర్చ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతోంది. మొత్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చాలెంజ్ గా తీసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎలా ముందడుగు వేయబోతోందనేది
వేచి చూడాల్సిఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# బంద్ అంటే ఒక పోరాటం.ఈ రోజు జరిగిన బంద్ ఎవరి మీద చేశారు?






- ఫోకస్ లేని బంద్ పోరాటం చేసిన బంద్ అవుతుందా?
- బీసీలకు అన్యాయం చేసిందెవరు? ప్రశ్నకు బంద్ లో సమాధానం లేదు.
- ఇంతకూ తేలుతున్న సారాంశం ఏమిటి?అదే జవాబులేని ప్రశ్న?
- బీసీ యాక్టివిస్టులు ఈ రోజు రోడ్ల మీద తమాషాకు బలయ్యారుఅంతే!
- తెలంగాణ బీసీ గంగిరెద్దు బంద్ లో కులాలన్నీపాల్గొనడంవిశేషం.
- బీసీలకు శతృవులు ఎవరో తెలుసు? - బీసీ యాక్టివిస్టు కొండలరావు
- బీసీకమిషన్ రిపోర్టు పబ్లిక్ లోపెట్టక పోవడం కాంగ్రెస్ పార్టీ పెద్ద తప్పిదం?
- బలమైన ఆధారాలను కోర్టుకు చూపటంలో ప్రభుత్వం విఫలం!
- ప్రధాని అవకాశంఇస్తే అఖిలపక్షాన్ని తీసుకెళ్లేవాడిని రేవంత్ కప్పదాటు?
- ప్రాంతీయపార్టీలు,కాంగ్రెస్ వల్లబీసీల కు న్యాయం జరుగదు.ఎంపీఈటల
- బీజేపీఎంపీ కృష్ణయ్య ఉన్నట్లుండి బీసీ జేఏసీ నాయకత్వం?
- తెలంగాణ బీజేపీలో ఉన్న నేతలు తమ బాధ్యతలు నిర్వర్తించారా?
- రిజర్వేషన్ల అమలుపై ఏ పార్టీలలో- కూడా చిత్తశుద్ధి కన్పించని నేపథ్యం?
- మూడుపార్టీలకువ్యతిరేకంగానే బంద్ లో పాల్గొన్నాం!చిరంజీవులు
- విజయవంతమైన కొత్త యూనిటీ - ప్రయోగం. ప్రొఫెసర్ ఇ. వెంకటేశు.
- ఇదే రకమైన ఐక్యత కొనసాగితే - తెలంగాణలో బీసీలుతృతీయశక్తి?
- బీసీల న్యాయంకోసం బీఆర్ఎస్ లో బీసీలు మాత్రమే కొట్లాడాలా ?
- బీసీల బంద్ ను సెబొటేజ్ చేశారు - పేరుచెప్పటం ఇష్టంలేని బీసీ నేత?

**చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

శనివారం నాడు తెలంగాణలో వెనకబడిన కులాల (బీసీ )నేతలు ఏకమై బంద్ నిర్వహించారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ తో ఈ బంద్ కు పిలుపునిచ్చారుకొంతమంది స్వతంత్ర బీసీ నాయకులు ఇతర పార్టీలలో ఉన్న బీసీ నాయకులు, బీసీ మేధావులు ఒక జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి బంద్ కు పిలుపు ఇచ్చారు. పిలుపుకు మంచి స్పందన వచ్చింది. అన్ని బీసీ కులాలు పాల్గొన్నాయి.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) బంద్ ని సమర్థించింది. తెలంగాణ జాగృతి బంద్ కి మద్దతు ప్రకటించింది, సమర్థించింది. మావోయిస్టులు బలపర్చారు. వామపక్షాలు సమర్థించాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయజనతాపార్టీ చాలాయాక్టివ్ గా బంద్ పాల్గొంది. రాష్ట్రంలో అధికారంలోఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీ మంత్రులను, బీసీ నేతలను పంపి మరింత యాక్టివ్ గా పాల్గొని బంద్ ని విజయవంతంగా చేసేందుకు కృషి చేసింది. ఫలితంగా బంద్ బాగానే జరిగిందనాలి. మంత్రులు,ఎంపీ లు,ఇతర సీనియర్ నేతలు అంతా రోడ్డెక్కారు. ఒక్క సారి తెలంగాణ ఉద్యమం నాటి సకల జనులు సమ్మెను గుర్తు చేసింది ఈ బంద్ . బిసికులాలు గతంలో ఎపుడు ఇలా ఇంత ఐక్యం చాటలేదు. అదే జవాబులేని ప్రశ్న. బంద్ మీద రాష్ట్ర రవాణ మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని9 షెడ్యూల్ పెట్టేందుకు బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం సహకరించలేదని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లులను గవర్నర్ (బీజేపీ) ఆమోదించలేదని చెబుతూ ఈ బంద్ కేంద్రానికి ఒక హెచ్చరిక అన్నారు. రిజర్వేషన్లకు సహకరించకపోతే ప్రజలు ముందు దోషిలాగా నిలబడాల్సి వస్తుందని పొన్నం అన్నారు.

### ప్రాంతీయపార్టీలు,కాంగ్రెస్ వల్లబీసీల కు న్యాయం జరుగదు.ఎంపీఈటల

బీజేపీకి చెందిన బీసీ లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్ (మల్కాజ్ గిరి) బంద్ కు మరొక అర్థంచెప్పారు.ప్రాంతీయపార్టీల వల్ల, కాంగ్రెస్ వల్ల బీసీ లకు న్యాయం జరగదు.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం చేస్తున్నది. అందుకే ఇది కాంగ్రెస్ వ్యతిరేకపోరాటం. ఇదింకా కొనసాగుతుంది, అని స్పష్టంగా ఇక బీఆర్ఎస్ ను బీజేపీ జోలికెళ్లకుండా కాంగ్రెస్ ను టార్గెట్ చేసింది. కోర్టు కొట్టివేస్తుందని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల మీద జీవొ ఇచ్చి మోసం చెసిందని బీఆర్ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. తెలంగాణ జాగృతి కవిత కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలుకాకపోవడానికి కాంగ్రెసే కారణమని అన్నారు.

### ఇంతకూ తేలుతున్న సారాంశం ఏమిటి?అదే జవాబులేని ప్రశ్న?

రిజర్వేషన్లు తెచ్చాం, 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వడానికి కేంద్రం సహకరించలేదు,





కారణం బీజేపీ యేనని కాంగ్రెస్ చెప్పింది. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేదని, కాంగ్రెస్ అధికారంలో ఉంటే రిజర్వేషన్లు రావని బీజేపీ, బీఆర్ఎస్ లు అంటున్నాయి.

### బీసీ యాక్టివిస్టులు ఈ రోజు రోడ్ల మీద తమాషాకు బలయ్యారుఅంతే!

బీసీ యాక్టివిస్టులు ఈ తమాషాకు బలయ్యారని పిస్తుంది. రాజకీయ పార్టీలన్నీ బంద్ లోకి ప్రవేశించి యాక్టివిస్టు చేతుల్లోనుంచి బంద్ ను లాగేసుకున్నట్లు ఈ రోజు రోడ్ల మీద జరిగిన తంతు చూస్తే అర్థమవుతుంది.నిజానికి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపీ లు ఏవీ కూడా బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ప్రోయాక్టివ్ గా పనిచేయలేదు. కాంగ్రెస్ పార్టీ కులగణన రాహుల్ గాంధీ తీసుకున్న పాలసీ నిర్ణయం వల్ల చేయాల్సి వచ్చింది. బిఆర్ఎస్ మాటల్లో తప్ప ఎప్పుడూ బీసీలను సమర్థించిందిలేదు. ఇక బీజేపీ సైద్దాంతికంగా రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీలన్నీ ఇపుడు తమ సంస్థల్లోని బీసీ నాయకులను బంద్ లోకి పంపిబంద్ ను గుప్పిట్లోకి తీసుకున్నాయి. మీడియా ఫ్రేమ్స్ నిండా మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలే ఉన్నారు.దీనితో బంద్ కి ఒక ఫోకస్ లేకుండా పోయింది. ఫోకస్ లేని బంద్ పోరాటం ప్రభావం ఎలా ఉంటుందని ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ఎస్ సింహాద్రి ప్రశ్నించారు.

### రిజర్వేషన్ల అమలుపై ఏ పార్టీలలోకూడా చిత్తశుద్ధి కన్పించని నేపథ్యం?

తెలంగాణాలోని ప్రముఖ పార్టీలలో వేటిలో కూడాకన్పించదురిజర్వేషన్లను అమలు చేయాలన్న చిత్త శుద్ధి తెలంగాణాలోని ప్రముఖ పార్టీలలో వేటిలో కూడాకన్పించదు కులగణనలో నిజాయితీలేదు. అసెంబ్లీలో బిల్లులు పెట్టడంలో నిజాయితీ లోపం. కేంద్రంలో బీజేపీ ఎలాగూ వీటికి సహకరించదు,అని సమాజ్ వాది పార్టీ నేత కూడా అయిన ప్రొఫెసర్ సింహాద్రి వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ల అమలు కోసం అసెంబ్లీలో బిల్లులు తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అలాగే ఆర్డినెన్స్ జారీచేసి గవర్నర్ కు పంపింది. తర్వాత 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుచేసేందుక్ జీవో ఎంఎస్ 9ని జారీచేసింది. కేంద్రానికి పంపిన రెండు బిల్లులు పెండింగు లోనే ఉన్నాయి. గవర్నర్ దగ్గరకు పంపిన ఆర్డినెన్స్ ఇంకా రాజ్ భవన్లోనే మూలుగుతోంది. వీటిని పక్కనపెట్టిన ప్రభుత్వం జీవో 9ని జారీచేస్తే హైకోర్టు స్టే ఇవ్వటంతో జీవో అమలు నిలిచిపోయింది. ప్రభుత్వం సుప్రీంకోర్టు కు వెళ్లింది. సుప్రీంకోర్టు హైకోర్టు నిర్ణయాన్ని మార్చలేమని చెప్పింది. ఇంతవరకు అందరికీ క్లారిటి ఉంది.

### బీసీలకు అన్యాయం చేసిందెవరు? ప్రశ్నకు బంద్ లో సమాధానం లేదు.

అయితే ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా బంద్ జరుగుతున్నది ఎవరు చేసిన అన్యాయనికి వ్యతిరేకంగా. ఇంతకి బీసీ లకు అన్యాయం చేసిందెవరు? ఈ ప్రశ్నలకు బంద్ లో సమాధానం లేదు. రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేయగలిగిందంతా చేసింది, ఇక చేయగలిగింది కూడా ఏమీలేదు. ఇపుడు రిజర్వేషన్ల బంతి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దగ్గరే ఉందని కాంగ్రెస్ చేతులు కడిగేసుకుంది.

### బీజేపీఎంపీ కృష్ణయ్య ఉన్నట్లుండి బీసీ జేఏసీ నాయకత్వం?

అయితే విచిత్రం ఏమిటంటే బీజేపీ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఉన్నట్లుండి బీసీ జేఏసీ నాయకత్వం తీసుకున్నారు.ఆ జేఏసీ బంద్ నిర్వహిస్తోంది. ఆయన ఎవరి మీద ఈబంద్ పోరాటం ప్రకటించారు. సొంత పార్టీ మీదనా, లేక కాంగ్రెస్ పార్టీ మీదనా. దీనికి బంద్ లో సమాధానం లేదు.

### తెలంగాణ బీజేపీలో ఉన్న నేతలు తమ బాధ్యతలు నిర్వర్తించారా?

తెలంగాణ ప్రభుత్వం పంపిన రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పెట్టి రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ 9లో చేర్చాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. అయినా కృష్ణయ్య కేంద్రం మీద వత్తిడి తెచ్చేందుకు సుముఖంగా లేరు. ఇదే మల్కాజ్ ఎంపీ ఈటల రాజేందర్ కు కూడా వర్తిస్తుంది. తెలంగాణ బీజేపీలో ఉన్న చాలా మంది ప్రముఖులు బీజేపీ నేతలే. వాళ్లంతా తమ బాధ్యతలు నిర్వర్తించారా?

### ప్రధాని అవకాశంఇస్తే అఖిలపక్షాన్ని తీసుకెళ్లేవాడిని రేవంత్ కప్పదాటు?

42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చేవిషయం చర్చించేందుకు ప్రధాని మోదీ అవకాశం ఇవ్వలేదు,ఇస్తే అఖిలపక్షాన్ని తీసుకుని వెళ్లేవాడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పి తప్పుకున్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతు కాంగ్రెస్



వైఫల్యానికి వ్యతిరేకంగా బంద్ కు సహకరిస్తున్నట్లు చెప్పారు. కేటీఆర్ పొరబాటున కూడా మోదీ ప్రభుత్వం దగ్గిర రాష్ట్రం పంపిన 9 షెడ్యూల్ బిల్లు పెండింగులో ఉందని, దానిని అమోదించకపోవడం తప్పని ఎక్కడా చెప్పలేదు.

### తెలంగాణ బీసీ గంగిరెద్దు బంద్ లో కులాలన్నీపాల్గొనడంవిశేషం.

బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు కాంగ్రెస్ మీద బంద్ ను ఎక్కు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ గేమ్ కు నిరసనగా తాము బంద్ లో పాల్గొంటున్నట్లు మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా బంద్ జరుగుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపిన బీసీ బిల్లుకు మోదీ ప్రభుత్వం వెంటనే ఆమోదంతెలిపి షెడ్యూల్ 9లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఇక వామపక్షాలేమో కేంద్రప్రభుత్వ వైఖరికి నిరసనగా బందులో పాల్గొన్నట్లు ప్రకటించాయి.చీటికి మాటికి రాజీనామా చేస్తానని బెదిరించే నేతలు బీసీ 42 శాతం బిల్లుకు ఆమోదం తెలపకపోతే పదవులకు రాజీనామా చేస్తామని, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలెవ్వరు హెచ్చరించడం లేదు. ప్రజల నుంచి ఇలాంటి వత్తిడి రాకుండా బంద్ ని ఒక రక్షణ కవచంలాగా అంతా వాడుకున్నారు. బంద్ ను విజయవంతం చేశామని సెలెబ్రేట్ చేసుకోవచ్చు.

### మూడుపార్టీలకువ్యతిరేకంగానే బంద్ లో పాల్గొన్నాం!చిరంజీవులు

మూడుపార్టీలకు వ్యతిరేకంగా రిజర్వేషన్ల సాధన సమితి బంద్ లో పాల్గొన్నట్లు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు తొగరాల చిరంజీవులు చెప్పారు. తెలంగాణ ఫెడరల్ తో మాట్లాడుతు రిజర్వేషన్ల సాధన సమితి తరపున 20 సంఘాలు బందులో పాల్గొంటున్నట్లు చెప్పారు. కేంద్రంలో చేయాల్సింది చేయకుండా బీజేపీ తప్పించుకుంటున్నది. బీసీ రిజర్వేషన్ల కోసం చాలా చేస్తున్నట్లు కాంగ్రెస్ మభ్యపెడుతున్నది. 42శాతం రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎపుడూ స్పష్టమైన వైఖరి ప్రకటించలేదు. అందువల్ల ఈ మూడు పార్టీల విధానాలకు నిరసనగా బంద్ కు పిలుపునిచ్చాం, అని చిరంజీవి చెప్పారు. అదే విధంగా బీఆర్ఎస్ అధినాయకులు ఎవ్వరూ బంద్ లో పాల్గొనకుండా, పార్టీల బీసీ నేతలను మాత్రమే బంద్ లోకి పంపారని ఆయన విమర్శించారు

### బీసీల న్యాయంకోసం బీఆర్ఎస్ లో బీసీలు మాత్రమే కొట్లాడాలా ?

బీసీల న్యాయంకోసం బీఆర్ఎస్ లో బీసీలు మాత్రమే కొట్లాడాలా ? పార్టీల అధినేతలు రోడ్లపైకి రారా? అసెంబ్లీలో రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు హైకోర్టు విచారణలో ఎందుకు ఇంప్లీడ్ కాలేదు, అని ఆయన ప్రశ్నించారు.బీసీలకు శతృవులు ఎవరో తెలుసు? బీసీ యాక్టివిస్టు కొండలరావుబీసీ రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని అడ్వకేట్, బీసీ యాక్టివిస్టు కె.కొండలరావు అన్నారు. పార్టీలో బంద్ లో తమతమ అజెండాలలో పాల్గొన్నప్పటికీ వాళ్ళల్లో బీసీలకు శతృవులు ఎవరో? మిత్రులు ఎవరో? అందరికీ తెలుసునని ఆయన కొండలరావు అన్నారు.

### బీసీకమిషన్ రిపోర్టు పబ్లిక్ లోపెట్టక పోవడంకాంగ్రెస్ పార్టీ పెద్దతప్పిదం?

బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్టుప్రజలకు అందబాటులోకి తీసుకు రాకపోవడం తెలంగాణ ప్రభుత్వం తప్పిదం. కమిషన్ రిపోర్టును పబ్లిక్ డొమైన్లో పెట్టకపోవటాన్ని విచారణ సందర్భంగా హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పష్టంగా ప్రస్తావించింది. రిపోర్టును ప్రజలముందు ఉంచకపోవటంలోనే ప్రభుత్వ దురుద్దేశ్యం కనబడుతుంది అని కొండలరావు మండిపడ్డారు.

### బలమైన ఆధారాలను కోర్టుకు చూపటంలో ప్రభుత్వం విఫలం!

ఈ రోజు ఈ రాజకీయపార్టీల వైఖరికి నిరసనగానే బంద్ పాటిస్తున్నట్లు కొండలరావు కూడా చెప్పారు. రిజర్వేషన్లు 50శాతం దాటానికి వీలుగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు బలమైన ఆధారాలను కోర్టుకు చూపటంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని కొండలరావుఅభిప్రాయపడ్డారు.బీసీల బంద్ ను సెబొటేజ్ చేశారు పేరుచెప్పటం ఇష్టంలేని బీసీ నేత బీసీల బంద్ ను సెబొటేజ్ చేశారని పేరు చెప్పేందుకు ఇష్టం లేని బీసీ నాయకుడొకరు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ రిజర్వేషన్లను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయ లేదు. బిజెపి నేతలు చిత్త శుద్ధితో సహకరించలేదు.బిఆర్ఎస్ ఎపుడూ బిసిల పక్షాన మాట్లాడలేదు.ఈ పార్టీలన్నీ తమ బిసినేతలను బంద్ లోకి పంపి, బంద్ విజయం చేయించి, లక్ష్యం నీరుగారేలా శబొటేజ్ చేశాయి ఆయన చెప్పారు.

### విజయవంతమైన కొత్త యూనిటీ ప్రయోగం. ప్రొఫెసర్ ఇ. వెంకటేశు

అయితే, హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయానికి చెందిన రాజనీతి శాస్త్ర ఆచార్యుడు ప్రొఫెసర్ ఇ. వెంకటేశు మాత్రం బంద్ ఒక కొత్త యూనిటీ ప్రయోగం, విజయవంతమయిన ప్రయోగం అని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ బంద్ ఒక మలుపు అవుతుంది అని అన్నారు. బిసిల బంద్ ను తెలంగాణా బిసిల చరిత్రలోనే ఒక ముఖ్యమైన ఘట్టం. ఇప్పటివరకూ ఎప్పుడూ బిసిలు ఎంత పెద్ద ఎత్తున ఇంత మద్దతుతో బందు నిర్వహించిన దాఖలాలు లేవు. దీనితో బిసిల మధ్య ఐక్యత బలపడినట్టు కూడా చూడొచ్చు. భవిష్యత్తులో ఇదే రకమైన లక్ష్య ఐక్యత కొనసాగితే బీసీలు తృతీయ శక్తిగా తెలంగాణలో ఆశ్చర్యం లేదు అని ప్రొఫెసర్ వెంకటేశు అన్నారు.

# ఫంక్షన్ హాల్లలో బాణసంచా విక్రయాలు - తనిఖీలు చేయని అధికారులు

## పర్యవేక్షించాల్సిన అగ్నిమాపక, పోలీస్ శాఖ, కార్పొరేషన్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు.-ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగితే భారీ మూల్యం తప్పదు.-గత ప్రమాద సంఘటనలతో భయం గుపిట్లో నగర ప్రజలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయాలు ఊపందుకున్నాయి.ప్రతిసారి లాగానే ఈసారి కూడా అనేక ప్రాంతాల్లోని ఫంక్షన్ హాల్స్, కమ్యూనిటీ సెంటర్లలో కూడా బాంబులు, ఫౌంటెయిన్ రాకెట్లు వంటి పటాకులు అమ్మకానికి పెట్టారు.ప్రజల ప్రాణ భద్రతతో ఆటలాడుతున్న వ్యాపారుల ధైర్యానికి అధికారులే కారణమా అనే ప్రశ్న తలెత్తుతోంది.ప్రమాదకరమైన పేలుడు వస్తువులను నిర్వహించే వ్యాపారాలకు ప్రత్యేక లైసెన్స్ తప్పనిసరి. %జుఇజూశ్రీశీంఱజవం 'ూషీ-1884, జుఇజూశ్రీశీంఱజవ =బశ్రీవం%-2008 ప్రకారం అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో మాత్రమే అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది.అయితే నగరంలోని కొంతమంది వ్యాపారులు ఫంక్షన్ హాల్స్ అద్దెకు తీసుకుని, వాటిని తాత్కాలిక పటాకుల స్టాల్లుగా మలచడం గమనార్హం.వీటికి అనుమతి ఎలా జారీ అయిందన్నది పెద్ద అనుమానం."ఓ కార్పొరేటర్" అందరినీ మేనేజ్ చేసినట్లు సమాచారం కొందరు అధికారులకు, మరికొందరు మీడియా వాళ్లకు సైతం ముందుగానే "సరి" చేసినట్లు తెలుస్తోంది.ఫంక్షన్ హాల్స్ సాధారణంగా వివాహాలు, సమావేశాల కోసం మాత్రమే అనుమతించబడిన భవనాలు. వాటిలో పేలుడు పదార్థాలు నిల్వ చేయడం లేదా అమ్మటం చట్టవిరుద్ధం.అగ్నిప్రమాదం సంభవించినా, చిన్న పటాకా పేలినా, ఆ భవనం యజమానిని అనుమతి ఇచ్చిన అధికారినే నేరపరంగా బాధ్యులుగా పరిగణిస్తారు నగరంలోని ప్రజలు కూడా న్యాయబద్ధమైన ప్రశ్నలు వేస్తున్నారు లైసెన్స్ విధానం కఠినంగా ఉండగా ఎలా ఫంక్షన్ హాల్స్లో అమ్మకాలు జరుగుతున్నాయి స్థానిక రెవెన్యూ, ఫైర్ శాఖ, పోలీసులు కఠినంగా వ్యవహరించకపోతే ఇలాంటి నిర్లక్ష్యానికి చోటుండదనే విమర్శలు వినిపిస్తున్నాయి గతంలో పటాకుల దుకాణంలో మంటలు చెలరేగి ప్రాణ నష్టం జరిగిన ఘటనలను అధికారులు మర్చిపోయారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అగ్నిప్రమాదం సంభవిస్తే అది కేవలం వ్యాపారి తప్పు కాదు, అనుమతి ఇచ్చిన సంబంధిత శాఖాధికారుల నిర్లక్ష్యమే కూడా, ప్రజా భద్రతా ఉల్లంఘనలో భాగంగా పరిగణించబడాలి.ప్రజాభద్రతను పక్కనబెట్టి, పండుగ పేరుతో లైసెన్స్లు సులువుగా జారీ చేసే వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి.దీపావళి ఆనందదాయకంగా జరుపుకోవాలంటే ప్రభుత్వ శాఖలు బాధ్యతతో వ్యవహరించడం తప్పనిసరి.ప్రతి సంవత్సరం అన్నిరంగాల వారిని సంతోషపరచిన తర్వాత కూడా దుకాణాలు పెట్టవద్దు అంటే ఎలా?" అని కొందరు వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు.ఇక బాణసంచా ధరలు కూడా నియంత్రణలో లేవు. ఎంఆర్పీ ధర రూ.1000గా ముద్రించబడిన వస్తువులు, వాస్తవంలో రూ.100కే అందుబాటులో ఉన్నప్పటికీ, వినియోగదారుల వద్ద నుండి అధిక ధరలు వసూలు చేస్తున్నారని వాదిస్తున్నారు.అధికారులు నిబంధనల ప్రకారం కచ్చితమైన తనిఖీలు చేసి, చట్టవిరుద్ధంగా బాణసంచా అమ్మకాలు జరుగుతున్న ప్రదేశాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# వరంగల్ లో విచ్చలవిడిగా బాణాసంచా అమ్మకాలు

## అనుమతులు లేకుండానే టపాసుల క్రయవిక్రయాలు. అధికారుల ఆదేశాలు ప్రకటనల వరకే.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ధర్మారం హొల్సేల్ మార్కెట్ లో తక్కువ మెటీరియల్ చూపిస్తూ భారీగా బాణాసంచా డంపింగ్ చేస్తున్న వైనం.ఫైర్ సేఫ్టీలు సరైన ప్రమాణాలు లేకుండా బాణసంచా దుకాణాలకు అనుమతులు మామూలు గా తీసుకుంటూ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఫైర్ సేఫ్టీ అధికారులు.ఫిర్యాదు చేసినా, తనిఖీలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్న ఫైర్ సేఫ్టీ అధికారులు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ దృష్టి సారించాలని కోరుకుంటున్న నగర ప్రజలు.



## బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ఆటంకంగా ఉన్న రాష్ట్ర గవర్నర్, కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా వామపక్షాల ఆధ్వర్యంలో బందు జయప్రదం

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర గవర్నర్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు బీసీ సంఘాలు వామపక్షాలు, వివిధ రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగింది బందు సందర్భంగా , సిపిఎం సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ దగ్గర నుండి షాపూర్ నగర్ ప్రధాన రహదారి మీదుగా గాజులరామారం చౌరస్తా షాపూర్ నగర్ మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో పాల్గొన్న సిపిఎం, సీపీఐ, మేడ్చల్ జిల్లా కార్యదర్శులు పి సత్యం,ఉమామహేష్. మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్, సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ 42% బిసి బిల్లుకు ఆమోదం తెలపకుండా, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు బీజేపీ కూడా మద్దతు ఇచ్చిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర బీజేపీ ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా బీసీ సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. ఆర్నెల్లైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆమోదించలేదని




ఆరోపించారు.బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సిపిఐ మండల కార్యదర్శి స్వామి, వామపక్ష పార్టీల నాయకులు అంజయ్య , బోనాల కనకయ్య దేవదానం, చంద్రకాంత్ కరుణాకర్, కే శీను మల్లయ్య, నాగరాజు, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట్ మండల కేంద్రంలో బంద్ విజయవంతం

బికాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

రాష్ట్ర బీసీ బంద్ పిలుపు మేరకు నవాబ్ పేట్ మండల కేంద్రంలో బీసీ బంద్ లో మండల బీసీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టి బీసీ లకు ఇచ్చిన్న 42% హామీని నెరవేరుస్తూ స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు 42% తో నోటిఫికేషన్ ఇచ్చింది.దానికి వ్యతిరేకంగా కోర్టులలో కేసు లు వేస్తూ బీసీలను ఆగౌర పరుస్తున్నారని ఈ సందర్భంగా మేడిపల్లి వెంకటయ్య అన్నారు.జనాభా పరంగా బీసీ లు రాష్టంలో ఎక్కువగా ఉన్నారు. జనాభా ధమాకా ప్రకారం బీసీ లకు అన్ని రంగాలలో న్యాయం జరగాలని దానికి అన్ని పార్టీ లు సహకరించాలని, వివిధ రాజకీయ పార్టీ లలో ప్రాతినిధ్యం వహిస్తునాన్న బీసీ నాయకులు ఆయా పార్టీలపై వత్తిడి తీసుకురావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి , నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి ,నాగేందర్ గౌడ్ ,దయాకర్ రెడ్డి , ఎక్మామిడి మాజీ ఎంపీటీసీ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చారి ,చంద్రకాంత్ జులకంటి శ్రీధర్ ,శ్రీకాంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు .శివ ప్రసాద్ ,యూత్ ప్రెసిడెంట్ శేఖర్ ,యావపూర్ అశోక్ ,కారద్పుర్ల రామకృష్ణ, మల్కాయ్య, జగదీష్ ,యావపూర్ లక్ష్మణ్ ,అశోక్ ,తిమ్మారెడ్డి పల్లి మల్లేష్ ,లింగంపల్లి కుమార్ , కుమ్మరిగూడ మాజీ ఉపసర్పంచ్ న్యాయవాది .గోపాల కృష్ణా ,బంధ్యయ్య గౌడ్ , ఆక్నాపూర్ సాయి , ఓం ప్రకాష్ ,మాదారం మల్లేష్ , మీనెపల్లి కళాన్ సంగమేష్ , సురేష్ గౌడ్ , భుజంగం,యాదగిరి , వెంకట్ , అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాండూరులో బీసీ బంద్ సంపూర్ణం

- ఓకే వేదికపై అన్ని పార్టీలు
- ?బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు అండగా ఉంటా ఎమ్మెల్యే

**తాండూరు, అక్టోబర్ 18 నీలగిరి వార్త:**

తాండూరులో బీసీ బంద్ సంపూర్ణం అయింది. ఒకే వేదికపై అన్ని పార్టీలు చేరుకుని మద్దతు తెలిపాయి. శనివారం బీసీ రిజర్వేషన్ల సాధనకు తాండూర్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ సక్సెస్ అయింది. తెల్లవారుజామునే బిసి సంఘం నాయకులు రాజకుమార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సు డిపో వద్దకు చేరుకొని బస్సులను రోడ్డుపైకి రాకుండా అడ్డుకున్నారు. తాండూరు పట్టణంలోని వ్యాపారవేత్తలు, వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు, ఆటో యూనియన్లు, ట్రేడ్ యూనియన్లు, మార్కెట్ అసోసియేషన్లు బంద్ కు పూర్తిస్థాయిలో స్వచ్ఛందంగా పాల్గొని తమ వ్యాపారాలను మూసివేసి పూర్తి మద్దతు తెలిపాయి. మరోవైపు బీసీలకు రిజర్వేషన్ కల్పించాలంటూ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్, సిపిఎం తదితర అఖిలపక్షం రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధనకు పార్టీలకు అతీతంగా పోరాడాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఎన్నికల వరకే రాజకీయలు, జనాభా పరంగా రిజర్వేషన్స్ ఇవ్వాలనే బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. రాజకీయంగా, విద్యపరంగా, ఉద్యోగపరంగా రిజర్వేషన్స్ కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రజల్లో విస్తృత చైతన్యం కలిగిస్తామన్నారు.బీసీ రిజర్వేషన్లు మా హక్కు %-% వెనక్కి తగ్గేది లేదని అని సామాజిక



న్యాయం కోసం ఐక్యంగా ముందుకు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ%శీ% నాయకులు శ్రీనివాస్ గౌడ్, షకూర్, వివిధ పార్టీల నాయకులు శుభ ప్రద్ పటేల్, దారాసింగ్, యు రమేష్ కుమార్, డాక్టర్ సంపత్ కుమార్, రాజుగౌడ్, మురళీ గౌడ్, సుదర్శన్ గౌడ్, అభిబ్ లాల, నాగారం మల్లేశం, శ్రీనివాస్ చారి, టీజేఎస్ ఇంచార్జ్ సోమ శేఖర్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, లింగదళి రవికుమార్, బంటు మల్లప్ప, కావలి సంతోష్ కుమార్, వివిధ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డి సి సి ఎన్నిక అభిప్రాయ సేకరణ మహేశ్వరం సమావేశంలో పాల్గొన్న

పామెన జ్యోతి భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా అభిప్రాయ సేకరణలో భాగంగా ఈరోజు మహేశ్వరం నియోజక వర్గం లో నిర్వచించిన సమావేశంలో , జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ, జిల్లా యువజన కాంగ్రెస్, జిల్లా ఎం ఎస్ యు ఐ నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి హాజరైన ఏఐసిసి సభ్యుడు ఎంపీ రాబర్ట్ బ్రూస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు/ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ జిల్లా రిపోర్ట్ వారికి అందజేశారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న జిల్లా నాయకురాలు మరియు మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు....




# బీసీ రిజర్వేషన్ సాధన కోసం బీసీలు ఐక్యమత్యంగా పోరాడాలి

బీసీ రిజర్వేషన్లకు బిజెపి సంపూర్ణ మద్దతు

నిజాంపేట బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్**

తెలంగాణ రాష్ట్రం లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు ఇచ్చిన "తెలంగాణ రాష్ట్ర బంద్" కు బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఈ మేరకు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోన్ నిజాంపేట హనుమాన్ టెంపుల్ వద్ద నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఏర్పాటు చేసిన బందు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిని సవరించకుండా రిజర్వేషన్ అమలు కావడం సాధ్యం కాదని అన్నారు.తెలిసి కూడా తప్పుడు హామీలతో తెలంగాణ బీసీ సమాజాన్ని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని మీకు బీసీ సమాజం పైన ప్రేమ ఉంటే క్యాబినెట్లో బీసీ మంత్రులను పెంచాలని,స్థానిక ఎలక్షన్ నోటిఫికేషన్ మరియు బీసీ డిక్లరేషన్ ఇచ్చే సమయంలోనే రేవంత్ రెడ్డి గారికి బీసీ రిజర్వేషన్ అమలు కాదనే విషయం తెలుసుఅని ఒకవైపు రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్తూనే మరొకవైపు తన అనుచరులతో కోర్టులో కేసులు వేస్తున్నారని ఆరోపించారు.దీనిని తెలంగాణ బీసీ సమాజమంతా గమనిస్తున్నారని బీసీ రిజర్వేషన్ అమలు కావాలంటే పార్టీల అతీతంగా బీసీ సమాజం ఐక్యమత్యం గా ఉండి పోరాడుతనే సాధ్యమవుతుందని కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం బీసీ



రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని అందుకే తెలంగాణ రాష్ట్రం లో ఏర్పడే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం బీసీ ముఖ్యమంత్రి అవుతారని స్వయంగా నరేంద్ర మోడీ గారు గతంలో తెలియజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు , నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్ , ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, సెక్రెటరీ కౌశిక్ నాయుడు, సురేష్ ,బీజేవైఎం అధ్యక్షులు ఎన్ ఆర్ కె ముదిరాజ్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొరికిరాము, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తల తో పాటుగా బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు పోయినాయి ఎవరికైనా దొరికితే ఇవ్వండి

విద్యార్థిని కొత్తగాడి ప్రసన్న

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



నవాబుపేట్ బస్టాండ్ నుండి చదువు కోవడానికి వికారాబాద్ ఆర్టీసీ బస్సులో వెళ్తున్న అర్కతల గ్రామానికి చెందిన కొత్తగాడి మధు కర్ కూతురు ప్రసన్న విద్యార్థిని బస్సులోను కళాశాలకు వెళ్లి తను తీసుకువెళ్లిన బ్యాగును చూసుకోకుండా బస్సులు మర్చిపోయానని తెలుసుకొని . వెంటనే మళ్లీ వెళ్లి బస్సులు వెతకగా కనబడడం లేదని ఎంత వెతికిన దొరకలేదు దీంతో వెంటనే నవాబుపేట మండలంలోని పోలీస్ స్టేషన్ నందు నా సర్టిఫికెట్లు మార్కు మేము అసలు పోయాయని కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు దయచేసి ఎంక్వయిరీ చేసి ఎవరికైనా దొరికిన యెడల మాకు సమాచారం ఇచ్చి ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము మా ఫోన్ నెంబర్. తలారి శేఖర్.9652533541,7995202638, ఈ నంబర్లకు తెలియజేయగలరు.

# బీసీలపై బీజేపీ,కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరి నశించాలి

- బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి.-బీసీ బిల్లును పార్లమెంట్లో వెంటనే ప్రవేశపెట్టాలి.-బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చాలి.
-ప్రగతి నగర్ లో వామపక్ష పార్టీల భారీ ర్యాలీ ధర్నా

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయ, ఉపాధిలో 42శాతం రిజర్వేషన్ కలిపించాలని, బీసీ జేఏసీ, సీపీఐ, సిపిఎం, వామపక్షల పార్టీలు బీసీ ఫర్ జస్టిస్ తెలంగాణ బంద్ లో భాగంగా బాచుపల్లి మండల పరిధిలోని ప్రగతి నగర్ మూడు కోతుల చౌరస్తా నుండి ప్రగతి నగర్ కమాన్ మీడిగా మూడు కోతుల చౌరస్తా వరకు సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, సిపిఎం మండల నాయకులు ఎం.చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం, సీపీఎం జిల్లా నాయకులు వెంకట రామయ్య ముఖ్య అతిథులుగా వచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 1970దశకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పోరాటాలు ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో పెరియార్ రామస్వామి, జయప్రకాష్ నారాయణ లాంటి అనేక మంది మేధావులు అనేక పోరాటాలు నిర్వహించారు అని గుర్తు చేశారు. అనంతరం 1979లో బీసీల సామజిక, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి కోసం మండల కమిషన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అని అన్నారు. దానిని జీర్ణించుకొని కొంత మంది మతోన్మాద శక్తులు మండల కమిషన్ కు వెతిరేకంగా కమండల్ ఉద్యమని తీసువచ్చి, ఆనాడు బీసీ లకు అన్యాయం చేశారు అని గుర్తు చేశారు. అప్పుడు పోరాటాల వల్ల తమిళనాడు రాష్టంలో బీసీలకు



50శాతం రిజర్వేషన్ అమలు అయినా, బీసీ ద్రోహులు ఇది భారత దేశ వ్యాప్తంగా అమలు అవుతుంది అనే ఆలోచనతో సుప్రీంకోర్టులో వేయడం వల్ల సుప్రీంకోర్టు మొత్తంగా 50శాతనికి సిజ్ చేసింది.అని అన్నారు. అప్పడి నుండి అనేక సార్లు ఆడపదడప బీసీ పోరాటాలు జరుగుతున్న అంతగా చర్చలోకి రాలేదు. గత కొంతకాలంగా బీసీ పోరాటం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో రాహుల్ గాంధీ బీసీకి మేము అనుకూలం ప్రకటించిన తరువాత బీసీలకు 42శాతం ఇస్తాము అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగింది అని అన్నారు. ఇప్పుడు అదే మతోన్మాద, బీజేపీ పార్టీ బీసీ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టకుండా కాలయాపన చేస్తుంది. కనుక వెంటనే బీసీ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టలని, అలాగే రాగ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బీసీ, ప్రజలను చేతన్యం పరిచి దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమం సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, కె. శివ, కె. మల్లయ్య, సీపీఎం నాయకులు వెంకట రాజ్యం, బాల వెంకటేశ్వర్లు , కృష్ణయ్య, శంకర్ రావు, భారత్, లక్ష్మణ్, బాలుపిరు, సంతోష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

ఆర్టీసీ డిపో నుండి బయటికి రాని బస్సులు

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్18):**

హయత్ నగర్ లో బీసీ బంద్ విజయవంతమైంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిసి జేఏసిల పిలుపు మేరకు చేపట్టిన బంద్ హయత్ నగర్ లో సాయంత్రం వరకు పూర్తిస్థాయిలో బంద్ జరిగింది.ఉదయం నాలుగు గంటలకే బస్ డిపో కు చేరుకున్న వివిధ పార్టీల సంఘాల నాయకులు ఏ ఒక్క బస్సును సైతం బయటికి రాకుండా అడ్డుకున్నారు. సాయంత్రం వరకు హెూటల్స్ వివిధ దుకాణాలు, వాణిజ్య సముదాయాలు పాఠశాలలు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బీసీ సంఘం నాయకులు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి అవమాంచనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని పోలీసులు పూర్తి భద్రత చర్యలు చేపట్టారు.



# బిసి రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బిసి రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణకై తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో బందులో పాల్గొన్న సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత.బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణ కై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలి. రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నది.జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గానే కొనసాగుతున్నారు కానీ రాజ్యాధికారం వైపు ప్రయాణించడం లేదు.రిజర్వేషన్ల అమలుతో నైనా బీసీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నప్పటికీ అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కై రాజ్యాంగ సవరణ చేసి తమ సామాజిక బాధ్యతను నిరూపించుకోవాలి.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

## ఐకెపి కేంద్రాలను తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఐకెపి కేంద్రాలను 2004 లో తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ధాన్యం కొనుగోలు లో ఇబ్బందులు లేకుండా చేయడానికి ఐకెపి కేంద్రాలను ప్రారంభం చేశారని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఒకటవ వార్డు కుడకుడ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఐకెపి సెంటర్లలో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు,పంతంగి దశరథ, దివ్య, మెప్మా టిఎంసి శ్వేత, కేంద్రం నిర్వాహకులు ఎల్లమ్మ, పాలడుగు రమణ, ఆర్పి చిట్టెమ్మ, సభ్యులు గంగా లక్ష్మి, ఝాన్సి రైతులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గా వెంపటి పురుషోత్తం ఎన్నిక

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేట జిల్లాకు చెందిన వెంపటి శబరినాథ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకులు వెంపటి పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం సూర్యాపేట జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వెంపటి పురుషోత్తం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు డి.ఎం.హెచ్.ఓ. చంద్రశేఖర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 18**

మునగాల: మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు ,ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు, కొక్కిరేణి గ్రామానికి చెందిన వ్యాక్సిన్ రిపోర్టు తప్పుగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు, సిబ్బంది నిరీక్షణ క్రీడాలని ఆయన అన్నారు, 24/7 వైద్య సేవలు అందించాలని గ్రామస్తులు కోరారు, విషయంపై ఉన్నతాధికాలతో చర్చించి నిర్ణయం తీసుకుందామని అన్నారు, పేషంట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు,వైద్య సేవలు అందించి ప్రజలమన్ననలు పొందాలన్నారు ,ఆయన వెంట వైద్య అధికారులు పి రవీందర్, స్రవంతి ,వైద్య సిబ్బంది ఉన్నారు.



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డివిజన్లలో , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీల నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బీసీ బందు కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు అక్టోబర్ 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.బీసీల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో బీసీలు విద్య,ఉద్యోగ ,ఉపాధి మరియు రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో , దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా ప్రయత్నిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు మరియు ఆర్డినెన్స్ ను ప్రవేశపెడితే బీజేపీ ,భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టులో నాటకమాడి స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని,బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు ఈ బీజేపీ,భారస పార్టీలుఅని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు (ఇద్దరు కేంద్ర మంత్రులతో )సహా ఉండి ఏంటి ఉపయోగం లేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బీజేపీ సర్కార్ మెడలు వంచి బీసీ బిల్లును ఆమోదింపజేసి చట్టం ద్వారా 9 వ షెడ్యూల్లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా



కార్యక్రమం నిర్వహిస్తే సహకరించాల్సిన బీజేపీ,భారస పార్టీలు మొహం చాటేశాయి అని ఆరోపించారు.బీజేపీ,భారస పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నాయనితెలంగాణాలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి,బీసీ కేంద్ర మంత్రులు ఉన్నారు అని గొప్పలు చెప్పుకునే కేంద్ర బీజేపీ పార్టీ,నిజంగా బీసీలపట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేకూర్చే దిశగా పనిచేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ కు బిజెపి ప్రభుత్వమే అడ్డు పడుతుంది

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాల నాయకులకు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారితో కలిసి సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హైదరాబాద్ నగరంలో గౌలిగూడ బస్ స్టాప్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి అలాగే అంబర్పేట్ లోని అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బీసీ సంఘాలు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎంఆర్పిఎస్ అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే శ్రీ దానం నాగేందర్, డీసీసీ అధ్యక్షులు శ్రీ రోహిన్ రెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జంగా రాఘవరెడ్డి, బీసీ జాతీయ నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర బంద్ ను విజయవంతం చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేశంలో బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్ కల్పించాలనే ఏఐసీసీ ప్రియతమ నేత శ్రీ రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో మనం అందరం ముందుకెళ్లాలని సూచించారు. భారతదేశంలో మెట్టమొదటి సరిగా కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. తెలంగాణ



ప్రభుత్వం విడుదల చేసిన 42% జీవో రాష్ట్ర గవర్నర్ గారి వద్ద పెండింగ్ పెట్టి బీసీ రిజర్వేషన్ బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. బీసీ రిజర్వేషన్ అమలుకు కొరకు ఈరోజు బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందాన్నారు..ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు,ఎంఆర్పిఎస్ నాయకులు, సిపిఎం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ విజయవంతం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్ సర్కిల్ సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో ఆమోదింప చేయాలని కోరుతూ హయత్ నగర్ బస్సు డిపో వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం భాగ్యలత గణేష్ కాంప్లెక్స్ సుష్మ టాకీస్ నుండి హయత్ నగర్ బస్ స్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందును జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ విషయంలో బిజెపి ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని అన్నారు. బిజెపి ఒక వైపు 42% బీసీల రిజర్వేషన్లను రాష్ట్రంలో సమర్థిస్తూ కేంద్రంలో వ్యతిరేకించడం తోపాటు గవర్నర్ చేత శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించి పంపిన బిల్లును నాంచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హయత్నగర్ డిపో నుండి నేషనల్ హైవే నేషనల్ హైవే పై నుండి భాగ్యలత, రైతు బజార్, గణేష్ టెంపుల్, వనస్థలిపురం డీ మార్ట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం నేషనల్ హైవే నుండి యుటర్న్ చేసుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర యూటర్న్ వరకు షాప్ లను బంద్ చేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ కమిటీ సభ్యుడు చింతపల్లి కృష్ణయ్య పార్టీ



శాఖ సర్కిల్ కమిటీ సభ్యులుగణేష్ గౌడ్, చెన్నారం మల్లేష్,ముషం నరహరి, ఐద్వా నాయకురాలు సంధ్య మరియు సిపిఐ ఎం నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి పబ్బు సత్యనారాయణ, రాసూరి బిక్షపతి, చిట్యాల నరసింహారెడ్డి,చిట్యాల జనార్దన్ రెడ్డి,నాయిని శ్రీనివాస్,గంగుల శ్రీనివాస్ రెడ్డి, దోనూరు బుచ్చిరెడ్డి, జనార్దన్ గౌడ్, నర్సిరెడ్డి, యాదిరెడ్డి,నాగేందర్, ఏ బూసి నరసింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందు ప్రశాంతం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే ధ్యేయం: అఖిలపక్ష నేతలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 18**

మునగాల: బీ.సీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం మునగాల మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ లో బీసీ సంఘంతో పాటు బీజేపీ, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్. సిపిఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్, వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష సంఘాల నాయకులు మాట్లాడుతూ, బీ.సీ.లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. శనివారం చేపట్టిన బీసీ బంద్ ఆరంభం మాత్రమేనన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ సమాజం సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను,వర్తకవ్యాపార, బ్యాంకులు, వాణిజ్య సంస్థలను బంద్ చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రచారకార్యదర్శి మాతంగి బసవయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, బి.ఆర్.ఎస్.మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మునగాలసొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తాడువాయి సొసైటీ చైర్మన్ తోగరు సీతారాములు, మాజీ జెడ్పిటిసి సభ్యులు సుంకర అజయ్ కుమార్, సిపిఎం పార్టీ జిల్లానాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు బాలసైదా, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, కాంగ్రెస్ నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, అమరబోయిన మట్టయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు కొమ్ము ఈధరావు, బిఆర్ఎస్ గ్రామశాఖఅధ్యక్షులు ఉడుం కృష్ణ, ఎల్ పి నాగబాబు, దొంగరి శ్రీనివాసరావు, బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వసంత కుమార్, తదితరులు



# హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 18**

మునగాల:మండలకేంద్రంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం 18 తారీకు నుండి వచ్చేనెల గురువారం 27వ తారీకు (41 రోజులు) వరకు అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ఇట్టి అన్నదాన కార్యక్రమానికి 41 రోజులపాటు 41000 రూపాయలను నల్లపాటి శ్రీనివాస్ ప్రమీల దంపతులు, శ్రీ లక్ష్మి చికెన్ సెంటర్ (నలబోలు కృష్ణారెడ్డి బ్రదర్స్) కోదాడ వాస్తవ్యులు 31,000 రూపాయలను, 41 రోజులకు సరిపడా ఇస్తారా ఆకులు కుంచం హరికుమార్ సుధారాణి దంపతులు, 41 రోజులపాటు భూతం వెంకటేశ్వర్లు మంగమ్మ దంపతులు (కనకదుర్గ మిల్క్ సెంటర్) పెరుగు, అక్కినేపల్లి రవి సోమలక్ష్మి వారి మనవడు వాయుపుత్ర వైకుంఠ రామ్ 50 కేజీల కందిపప్పు వాగ్దానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా దేవాలయంలో నైవేద్య సమర్పించే సమయంలో స్వామివారికి నివేదన మేళం వాయించే విధంగా వేట శివాజీ నాగలక్ష్మి దంపతులు కుమార్తె వైష్ణవి కుమారుడు లిఖిత్ లు 18116 రూపాయల విలువగల మేళం ను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని అనుకుంటే ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేయాలని, ఇప్పటివరకు సహకరించిన దాతలకు ఆ అయ్యప్పస్వామి యొక్క కరుణాకటాక్షాలు ఉండాలని అన్నారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 157 మంది అయ్యప్ప మాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 19**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బీసీ బందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో శనివారం బీసీల బందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించి బందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్డ్ లో తేవాలని అన్నారు మద్దిరాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ర్యాలీన నిర్వహించి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసినారు ఈ సందర్భంగా మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ మాట్లాడుతూ బీసీలకు42% రిజర్వేషన్ రాకుండా కేంద్రంలోని బిజెపి పార్టీ అడ్డుకుంటుందని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని ఆరు నెలలైనా కేంద్రం స్పందించలేదని రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ను ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో 9ని విడుదల చేసిందన్నారు ఆ జీవో పై హైకోర్టు స్టే విధించిందని ఆ స్టేను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్ ను తిరస్కరించిందని కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత బిజెపి పార్టీ పైనే ఉందని ఆయన డిమాండ్ చేశారు మండల కేంద్రంలో



వ్యాపార సముదాయాలు విద్యాసంస్థలు సంపూర్ణంగా ప్రభుత్వ కార్యాలయాలు మద్దతు ప్రకటించాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేష్ రెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య వల్లపు రమేష్ బొబ్బిలి వెంకన్న కొమ్మ అంజయ్య మండలంలోని బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.??

# లండన్ పార్లమెంట్లో గరికపాటి కి ఘన సన్మానం

**తెలుగు సంస్కృతి సంఘం ఆధ్వర్యంలో బ్రిటిష్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ కామన్స్ ఎంపీ వీరేంద్ర శర్మ, వలేరి వాజ్ బ్రహ్మ శ్రీ, పద్మశ్రీ గరికపాటి నరసింహ రావు కి సన్మానం నిర్వహించడం జరిగింది.**

**నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో / అక్టోబర్ 18**

భారతీయ రచనలు, పాశ్చాత్య సాహిత్యానికి ఉన్న సంబంధాన్ని, సారూప్యతలను చాలా చక్కగా వివరించారు.గరికపాటి రచించిన ఒషెన్ బ్లూస్ సముద్రం గురించి, ప్రముఖ రచయిత షేక్స్ పియర్ గురించి రాసిన కవితలు అద్భుతంగా వివరించారు.భారతీయ రచనలు, మంగళ ప్రదంగా మొదలై, మంగళ ప్రదంగా నడుస్తూ, మంగళ ప్రదంగా ముగుస్తాయి అని అద్భుతంగా వివరించారు.పాశ్చాత్య రచనల్లో అతి ప్రముఖమైన షేక్స్ పియర్ రచనలైన హామ్లెట్ వంటి రచనల్లో పాత్రధారుల అన్ని కోణాలు ఆవిష్కరించబడతాయని వివరించారు.లండన్ లోని గ్లోబ్ థియేటర్ లో షేక్స్ పియర్ గ%శ్రీ% నాటకాలు ఎంత విజయవంతంగా ప్రదర్శించబడ్డాయో వారు వివరించారు.??ఈ కార్యక్రమంలో బిట్స్ వ్యవస్థాపకులు సురేష్ మంగళగిరి ,సభ్యులు రాగసుధా ,యశ్వంత్ నూక , అశ్విన్, వాస భరత్ వాస, హర్ష మైనేని, రాజ్ దేవరపు, శరత్ తమ, సుభాష్ రెడ్డి, షణ్ముఖ్, సుదర్శన్ రెడ్డి, రంజిత్, కాటిపల్లి సచిందర్ రెడ్డి, వివేక్, జయా తులసి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ధాన్యం కొనుగోలు లో అవగాహన కల్పించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రైతుల సౌకర్యం కోసం కుప్పిరెడ్డిగూడెంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం నాడు ఆయన కుప్పిరెడ్డి గూడెంలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్ల కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్వింటాల్ కు 500/- బోనస్ చెల్లిస్తుందని తెలిపారు. ధాన్యం ఆరబెట్టిన తరువాతనే కేంద్రానికి తీసుకురావాలని మెప్మా సిబ్బంది నిర్వాహకులు రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, పందిరి మల్లేష్, రావుల రాంబాబు, మెప్మా టిఎమ్ సి శ్వేత, ఆర్ పి రాజేశ్వరి, కేంద్రం నిర్వాహకులు చెరుకుపల్లి ఉప్పమ్మ, కనుకు సునంద, కనుకు కవిత, కనుకు రమణ, కనుకు వెంకన్న, రైతులు వెంకట్ రెడ్డి యాదగిరి, శ్రవణ్ రెడ్డి, శేఖర్ రెడ్డి సురేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# దేవరకొండ వివేకానంద మొబైల్ యూత్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

**క్యాన్సర్ తో మృతి చెందిన శ్రీను కుటుంబానికి 5101 అందజేత**

**దేవరకొండ నీలగిరి వార్త**

విధి వెక్కిరించి కడదాకా తోడుంటానన్న కుటుంబ పెద్ద క్యాన్సర్ తో మృతి చెందడంతో చిన్నారులైన కవలలు మరో ఆడపిల్ల తో బతుకు భారమై సహాయాన్ని అర్థించడంతో దేవరకొండ వివేకానంద మొబైల్ యూత్ అసోసియేషన్ మానవత్వానికి మారుపేరుగా నిలిచి వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. వారందించిన సహాయం పట్ల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి దేవరకొండ లోని సిగ్నమాను శ్రీను క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది వారికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నది అని ఎవరైనా సహాయం చేయగలరు అని వారు కోరడం జరిగింది కావున వారి కుటుంబానికి దేవరకొండ వివేకానంద మొబైల్ యూత్ అసోసియేషన్ తరపున 5101 రూపాయలు హార్దిక సహాయం అందించడం జరిగింది. ఇందులో నీలా సుమన్ ముషిని అంజిబాబు ముషిని సత్యం పగిడిమర్రి శివ పాల్గొనడం జరిగింది.



# బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది

**బీసీ బిల్లులు ఆమోదింపజేసి, బీజేపీ నేతలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలి**

**ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**



బీసీ రిజర్వేషన్లపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం కోసం మంత్రి వర్గ సమావేశంలో శాసనసభలో తీర్మానించి రాష్ట్రపతికి పంపితే బిజెపి నాయకులు మోకాళ్ళ అడ్డువేసి అడ్డుకుంటున్నారని అన్నారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శనివారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం అని అన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది.రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు.బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి.భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది.ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది.స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది. ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో చరిత్రకారుడికి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పూర్వ చరిత్రను ఫోటోలతో ఏఐ( కృత్తిమ మేద) ద్వారా భారతదేశంలోనే మొట్టమొదటి డాక్యుమెంటరీ నిర్మించిన యూనుస్ ఫర్హాన్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాల దేవరకొండ చరిత్రను ప్రపంచానికి తెలియజేసిన యునుస్ ఫర్హాన్ ధన్యుడని తెలిపారు. దేవరకొండ ప్రాంత చరిత్ర వ్యవసాయం , గిరిజన సంస్కృతి, దేవరకొండ ఖిల్లా దుర్గం ,వైద్య సదుపాయాలు, రవాణా, రోడ్లు, బావులు తదితర అంశాలపై చిత్రీకరించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి ,ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీనివాసులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ముషిని అంజన్, నీల సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



# బీసీ బంద్ విజయవంతం

**ఆర్టీసీ డిపో నుండి బయటికి రాని బస్సులు**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండలో బీసీ బంద్ విజయవంతమైంది. తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన బంద్ దేవరకొండలో సైతం మధ్యాహ్నం ఒంటిగంట వరకు పూర్తిస్థాయిలో బంద్ జరిగింది. ఉదయం నాలుగు గంటలకే బస్ డిపో కు చేరుకున్న వివిధ పార్టీల సంఘాల నాయకులు ఏ ఒక్క బస్సును సైతం బయటికి రాకుండా అడ్డుకున్నారు. మధ్యాహ్నం వరకు హోటల్స్ వివిధ దుకాణాలు పాఠశాలలు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బీసీ సంఘం నాయకులు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి అవమాంచనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని పోలీసులు పూర్తి భద్రత చర్యలు చేపట్టారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో రవి జన్మదిన వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ మెంబర్ ముత్యాల రవి యాదవ్ జన్మదిన పురస్కరించుకొని శనివారం ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ లయన్స్ సభ్యుల జన్మదిన లను జరిపి శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మాకం చంద్రమౌళి ,జెడ్ సి వనం శ్రీనివాసులు, సీనియర్ లయన్స్ గాజుల రాజేష్ ,డాక్టర్ పి జె శ్యామ్ సన్, చేపూరి భీష్మాచారి, పులిపాటి సన్నీ, మునిని అంజన్, గుండాల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యం మిల్లులకు పంపవద్దు

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తాలు లేకుండా తేమ శాతం 17 శాతం ఉండేలా నిర్వాహకులు తగిన చర్యలు చేపట్టాలని, రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. తడిసిన ధాన్యం గాని తాలుతో ధాన్యం మిల్లుకు పంపిస్తే రైతులకు ధర తక్కువగా వస్తుందని కాబట్టి ముందే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం ఆరబెట్టిన తర్వాతనే మిల్లుకు పంపాలని ఆయన నిర్వాహలకు తెలియజేశారు. శనివారం నాడు సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డు రాయనిగూడెం లో ఐకెపి-2 కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు దేశంలో ఎక్కడలేని విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పార్టీ నాయకులు చింతమల్ల రమేష్, పందిరి మల్లేష్, రావుల రాంబాబు,టిఎంసి మెప్మా టిఎంసి శ్వేత, సువర్ణ పివో, ఐకెపి కేంద్రం నిర్వాహకులు దొడ్డి గౌతమి, ఫణిమ ,మంగమ్మ రైతులు వాసుదేవా రెడ్డి, రంగారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, కొణతం సన్ని, శ్రీనివాసరెడ్డి, కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# పాలకీడు మండల కేంద్రంలో బీసీ బంద్ విజయవంతం

**బీసీల రిజర్వేషన్ పోరాటానికి కట్టుబడి ఉంటాం అన్న రాజకీయ పార్టీలు**

**నీలగిరి వార్త పాలకీడు**

బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బందుకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పాలకీడు మండల కేంద్రంలో కాంగ్రెస్ సిపిఎం మద్దతు ప్రకటించి బందు లో పాల్గొన్నారు. పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు దుకాణాలు బందు చేశారు అనంతరం పాలకవీడు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ రిజర్వేషన్ల విషయమై బిజెపి ద్వంద వైఖరిని అలంబిస్తుందని ఆయన ఆరోపించారు బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా పార్లమెంట్లో బిల్ పాస్ చేసి చట్టం చేసి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు బీసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలని మీకు సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు సిపిఎం పార్టీ నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య దొరికొండ వెంకటేశ్వర్లు నన్నే పంగ రమేష్ బీసీ నాయకులు కొండా శ్రీను నాగయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# కె.వి.నారాయణకు పి.హెచ్డీ అవార్డ్. ....

## ఉత్తర ప్రదేశ్ లోని జేఏఎస్ యూనివర్సిటీ ప్రధానం



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**అక్టోబర్ 18 :**

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కె. వి. నారాయణ్ కు "ది రైంటింగ్స్ అఫ్ ఆర్ కె నారాయణ్ బీ యాన్ ఎంరిచ్మెంట్ అఫ్ ఇండియన్ ఇంగ్లీష్ "అనే అంశం పై పరిశోధనకు ఉత్తర్ ప్రదేశ్ లోని జె ఎస్ యూనివర్సిటీ నుండి ఇంగ్లీష్ లో పీహెచ్.డి పట్టా పొందారు. ఈ అవార్డు రావటం పట్ల గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఖమ్మంలోని ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల్లో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గ కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగం లో పనిచేస్తున్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా తన సొంత ఇన్స్టిట్యూట్ కేం బ్రిడ్జి స్పోకెన్ ఇంగ్లీష్ ద్వారా పేద విద్యార్థుల కు కమ్యూనికేషన్ స్కిల్స్ లో శిక్షణ ఇస్తూ , ఎంతోమందికి ఆంగ్ల భాషా నైపుణ్యాలు నేర్పించారు. పుట్టి పెరిగింది గ్రామీణ నేపథ్యం, డిగ్రీ వరకు తెలుగు మీడియం అయినప్పటికీ పట్టుదలతో ఆంగ్ల భాష మీద పట్టు సంపాదించి పొరుగు జిల్లాలో సైతం మంచి పేరు తెచ్చుకున్నారు. ఒక అంశం మీద ఆసక్తి మరియు పట్టుదల ఉంటే ఏదయినా సాధించవచ్చు అని తెలిపారు.

# ఉర్సు నరకాసుర వధ ఉత్సవ సభ స్థలాన్ని పరిశీలించిన

## ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ ఏ ఎస్ పి శుభం ప్రకాష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 19వ తారీఖున నరక చతుర్దశి రోజు నరకాసుర వద ఉత్సవం తిలకించడానికి వచ్చు ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల ఏర్పాటు చేయాలని ఈస్ట్ జోన్ డీసీపీ ఐపీఎస్ అంకిత్ కుమార్ అన్నారు శనివారం రోజున ఉర్సుగుట్ట కూడా ప్రాంగణంలో ఐపీఎస్ శుభం ప్రకాష్ మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవితో కలిసి ఉత్సవసభ స్థలాన్ని పరిశీలించినారు ఉత్సవాలకు విచ్చేసే ప్రజాప్రతినిధులకు అధికారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ ఎస్ఐ నరేష్ శ్రవణ్ కుమార్ ఏఈ సుకృత ,నరకాసుర వద ప్రతినిధులు కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతం, అవునూరీ రామ్మూర్తి ,వనం మధు, దూదే బాల కొమురెల్లి, వనం కుమార్, ఆవునూరి రామన్న, శెట్టి మోహన్ అన్న, కుమార్ స్వామి, టం టం నరసింహ, మాటేటి శ్యామ్, కుండే రాజు గౌడ రామ్ కొమ్మురాజు,మంద పవన్, కాటం సతీష్, పోల%శీ% రంజిత్, ద్రౌపది సురేష్, వనం కార్తీక్, షేర్ల మేదరి సురేష్ లో ఉన్నారు.



# వారధి కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించిన

## హనుమకొండ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి వి. అపర్ణ దేవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శంకర్ నగర్, కె యూ క్రాస్, హనుమకొండలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం శనివారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాదికర సంస్థ, తెలంగాణ ఆదేశాల అనుసారం జిల్లా న్యాయ సేవాదికర సంస్థ, హన్మకొండ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా, శంకర్ నగర్, కె యూ క్రాస్ దగ్గరలో "వారధి కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్" ను హనుమకొండ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి. అపర్ణ దేవి శనివారం నాడు ప్రారంభించారు. ఏప్రిల్ నెలలో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మీడియేషన్ సెంటర్ల ప్రారంభానికి గాను కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లకు మూడు రోజుల శిక్షణ ఇవ్వడం జరిగింది. మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు సెంటర్ ప్రారంభించిన సబ్యులకు శుభాకంక్షాలు తెలిపారు. అలాగే బార్యాభర్తల మధ్య ఏర్పడ మనస్పర్ధలను, కుటుంబాల మధ్య ఏర్పడే చిన్నచిన్న వివాదాలను, భూ తగాదాలను కోర్టు వరకు రాకుండా కమ్యూనిటీ మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుతంగా పరిష్కరించగలిగితే సత్ఫలితాలు ఉంటాయని అభిప్రాయపడ్డారు. ప్రశాంతమైన సమాజ స్థాపనకు కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ క్షమాదేశ్ పాండే , ఆ ప్రాంత కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు, కాలనీ వాసులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# 42శాతం రిజర్వేషన్లకై బీసీ సంఘాల బంద్ సక్సెస్

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 18 :**

విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖమ్మంలో బంద్ విజయవంతం అయ్యింది. ఖమ్మం నగరంలో శనివారం బీసీ సంఘాలు చేపట్టిన బంద్ ను విజయవంతం చేయడానికి 'నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' నగర కమిటీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం నగరం పాత బస్టాండ్ దగ్గర ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించి, క్షౌర వృత్తి చేస్తూ వినూతన పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఖమ్మం పాత బస్టాండ్ దగ్గర నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి బందులో పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. రాజకీయ పార్టీలన్నీ బీసీల 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినప్పటికీ అమలు విషయంలో ఎక్కడ జాప్యం జరుగుతుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలు పట్ల సిద్ధ శుద్ధి ఉంటే తక్షణమే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు



పార్లమెంట్లో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు అద్దంకి రవి, సెక్రటరీ దోమకొండ మధు, నగర కమిటీ నాయకులు, యూత్ కమిటీ నాయకులు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బాధ్యత మోడీ భుజాల పైనే ఉన్నది

## ఖమ్మంలో బంద్ సక్సెస్ బందు ప్రశాంతం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 18:3**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం జరిగిన తెలంగాణ రాష్ట్ర బ%శీ%ద్ సందర్భంగా ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ సెంటర్లో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు పెరుగు వెంకటరమణ యాదవ్, కత్తి నెహ్రూ గౌడ్, మేకల సుగుణ రావు అధ్యక్ష వహించగా ఈ కార్యక్రమంలో హస్తకళలా చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ, మాజీ ఎమ్మెల్సీబాలసాని లక్ష్మీనారాయణ , పోలీస్ వెంకన్న పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మ రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, టిడిపి కేతినేని హరీష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక ఖమ్మంజిల్లా నాయకులు నరేంద్ర, ములకలపల్లి సంగమేశ్వర రావు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, నూర్ భాషా సంఘం రాష్ట్ర నాయకులు సిద్దా సాహెబ్, షేక్ షకీనా, నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు ఎలమందల జగదీష్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పొదుల సతీష్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకట నరసయ్య యాదవ్, బిసి విద్యార్థి నాయకులు దరిపల్లి వీరబాబు,యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య మూడుముంతల గంగరాజు యాదవ్,93కులాల బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు,%ఖుూ% ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలిచలం గీత, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల రవికుమార్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు సద్దాం రవికుమార్, బి ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య, బీసీ సంఘం నాయకులు మిట్టపల్లి హనుమంతరావు, ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ రసూల్, రిటైర్డ్ టీచర్ యాదాల నాగేశ్వరరావు, వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆటో యూనియన్ల నాయకులు, అన్ని సబ్బండ వర్గాల నాయకులు ప్రజలు ఈ తెలంగాణ రాష్ట్ర బందులో విజయవంతంగా పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం బీసీలకు42% రిజర్వేషన్లు సాధించాలంటే బిజెపి ప్రభుత్వం భుజాలపైన ఉన్నదని



తెలియజేశారు. పార్లమెంటులో మెజారిటీ సభ్యులు ఉన్న బిజెపి ప్రతిపక్ష కాంగ్రెస్ ఆమోదం పొందిన తర్వాత42% బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి ఎందుకు భయపడుతున్నారో ప్రకటించాలని తెలియజేశారు. ఒకపక్క కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ బీసీలకు అనుకూలంగా ఉన్నామని చెబుతు, చట్టసభల్లో బీసీలకు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42%రిజర్వేషన్లు అవసరమని చెప్తూనే, మరోపక్క42% రిజర్వేషన్లు ఇచ్చే అవకాశం ఉన్న, 42%రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉన్న ప్రవేశపెట్టకుండా, చట్టబద్ధత కల్పించకుండా బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించడం వక్తలు ఖండించారు. అనేక రకాల కమిషన్లు, మండల కమిషన్, కాకా కాలేకర్ కమిషన్, అనంతరామన్ కమిషన్లు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అవసరమని ప్రకటించినప్పటికీ ఈరోజుకు పాలక పార్టీలు వాటిని అమలు చేయడంలో వైఫల్యం చెందినవి అంటే ఆలోచన చేయవలసిన అవసరం ఉంది అని అన్నారు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం స్పందించి, పార్లమెంటులో చర్చకు ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన, రాజకీయ రిజర్వేషన్లను బీసీలకు అందించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రాబోవు కాలంలో చైతన్య వ%శీ%తంగా క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాల నిర్మాణం చేసి ప్రభుత్వాన్ని స్పందింపజేసి42% రిజర్వేషన్లు సాధించుకునే దగ్గర అగ్ర భాగాన ఉండాలని, బీసీలకు అండగా దండగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, మేధావి వర్గం ఎల్లప్పుడు అండగా ఉంటాయని చెప్పి ఈ సందర్భంగా తెలియజేశారు. శాంతియుతంగా బీసీల తెలంగాణ రాష్ట్ర బంద్ కు సహకరించినటువంటి ఖమ్మం నగర వ్యాపారస్తులకు, రవాణా సంస్థకు, ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలతో జిల్లాలో వైద్య సేవల అందుబాటు, ప్రజారోగ్య పథకాల అమలు, ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లి–శిశు సంరక్షణ వంటి అంశాలపై నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ సర్వే %చీశఅ–జశీఎఎబఅఱషఎశ్రీవ ణఱంమ్ముంవం ాబతీజవవ% నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ఏఎన్సి రిజిస్ట్రేషన్ మూడు చెకప్ లు తేదీలుగా వారిగా చేయాలని అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపినారు ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు విధిగా సాధారణమైన ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని కోరిరు. దీనికనుగుణంగా సంక్షేమ శాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకోవాలని కోరారు. అసంక్రమిత వ్యాధుల వివరాలు ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని సూచించారు. ఆన్లైన్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. టీబి భారత్ ముక్తి మూర్చ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హత కలిగిన వారందరినీ స్క్రీనింగ్ చేసి వారికి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. జిల్లాలో టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన పోషక ఆహారము తీసుకోవడానికి అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరికి వారి షెడ్యూల్ ప్రకారం ఇమ్యునైజేషన్ 100% ఇప్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ



చికెన్ గునియా మెదడువాపు మొదలగు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని, వ్యాధిగ్రస్తుల చుట్టుపక్కల వారిని స్క్రీనింగ్ చేసి వ్యాధి ప్రబలకుండా చూడాలని సూచించారు. జిల్లాలో నమోదైన కుష్టి వ్యాధి కేసులకు తగిన చికిత్సలు అందించి లెప్రసీ వ్యాధిగ్రస్తుల దగ్గరి ఇంటి వారిని స్క్రీనింగ్ ద్వారా పరీక్షలు చేసి వ్యాధులు విస్తరించకుండా చూడాలన్నారు.వైద్యాధికారులు విధిగా సమయపాలన పాటించి సిబ్బందిని ప్రోత్సహించి తగిన ఫలితాలు రాబట్టాలని కోరారు. ప్రోగ్రాం అధికారులు లక్ష్యాలను సాధించాలని అన్నారు. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభించేముందు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్ ఆదేశాలను తప్పక పాటిస్తామని సిబ్బంది సమయపాలన పాటించి తగిన ఫలితాలు సాధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయ గోశాలకు ఆవు, దూడను బహుకరించిన

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం గోశాలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ, తండ్రి నర్సింహారెడ్డి ల జ్ఞాపకార్థం ఆవు దూడను దేవాలయ ధర్మకర్తలు తోపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావుల సమక్షంలో దేవాలయ పర్యవేక్షకులు కాంతికుమార్ కి శనివారం దేవాలయ గోశాలలో అందజేశారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బాణసంచా దుకాణదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలి

నగర మేయర్ గుండు సుధారాణి.

బల్దియా ఉన్నతాధికారులతో ఫైర్ సేఫ్టీ నిబంధనల పై సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లో బాణాసంచా విక్రయదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బాణాసంచా దుకాణ దారులు పాటించాల్సిన విధి విధానాలు, ఫైర్ సేఫ్టీ తదితర అంశాల పై శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ దీపావళి పండుగను నగర ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రధానం గా బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పండగ సందర్భంగా బాణసంచా దుకాణదారులకు అనుమతులు మంజూరు క్రమం లో సూచించిన జాగ్రత్తలు తూ చా తప్పకుండా పాటిస్తూ విక్రయాలు జరిపేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. బాణాసంచా విక్రయ దుకాణాల వద్ద అగ్ని మాపక భద్రతా చర్యలు తప్పనిసరి అని, నగర వ్యాప్తం గా వరంగల్ లో 3 ప్రాంతాల్లో హన్మకొండ పరిధి లో. 6 దుకాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని అక్కడ మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని పండుగ వేళ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజల భద్రతే మా మొదటి కర్తవ్యం అని అందుకే టపాకాయల దుకాణాలను కేవలం అనుమతించిన ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని



స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రతి టపాసుల దుకాణం వద్ద అగ్నిమాపక పరికరాలు, సురక్షిత ప్రాంతాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ప్రజల భాగస్వామ్యంతో, నగర ప్రజలు సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకునేలా జీ డబ్ల్యూ ఎంసీ అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకుంటుందని పరిశుభ్రత, భద్రత, ప్రజల అవగాహన దీపావళి విజయవంతం కావడానికి మూడు ప్రధాన అంశాలు అని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిసి బంద్ కార్యక్రమంలో పాల్గొన్న

జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ బందు పిలుపుకు మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమం నగరంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్, కార్పొరేటర్ గుండేటి నరేందర్, గోరింటల్ రాజు, బస్వరాజు శ్రీమాన్, కరేట ప్రభాకర్, ఎల్ శీను, కే సదానందం, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, బందు కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేశారని తెలిపారు.



# వీధి దీపాల నిర్వహణ సక్రమం గా జరగాలి

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.

ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో వివిధ అంశాలు పై సమీక్ష

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లో వీధి దీపాల నిర్వహణ సక్రమం గా జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఇంజనీరింగ్ సంబంధిత అంశాల పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో మేయర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భం గా నగర వాసులకు నీటి సరఫరా లో ఆటంకాలు లేకుండా క్షేత్ర స్థాయిలో లోపాలను అరికట్టి నీరు సక్రమం గా సరఫరా అయ్యేలా చూడాలని అవసరం మేరకు నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల తో పాటు ఇతర అభివృద్ధి పనుల పురోగతితో పాటు వీధి దీపాల నిర్వహణ సక్రమం గా నిర్వహించాలని విద్యుత్ స్థంబాల షిఫ్టింగ్ జరగాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులను ఆదేశించారు. దీపావళి సందర్భం గా ఉర్సు రంగ లీలా మైదానం లో బల్దియా



తరపున విస్తృత ఏర్పాట్లు చేయాలని మైదాన ఆవరణ లో లైటింగ్ తో పాటు భక్తుల సౌకర్యార్థం త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఈ ఈ లు రవికుమార్ మహేందర్ సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# ఆత్మకూరులో బీసీ బంద్ విజయవంతం

బంద్ లో పాల్గొన్న బిజెపి, అఖిలపక్షం, ప్రజా సంఘాల నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన బంద్ పర్ జస్టిస్ కార్యక్రమం ఆత్మకూరు మండల వ్యాప్తంగా విజయవంతమయింది. ఉదయం 7 గంటల నుంచే ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందము లతోపాటు అఖిలపక్ష నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రానికి చేరుకొని బంద్ లో పాల్గొని దుకాణాలు, వర్తక వాణిజ్య సముదాయాలు స్కూల్లు, కాలేజీలు, బ్యాంకులు, పెట్రోల్ బంక్ లు మూసి వేయించారు అనంతరం పాత బస్టాండ్ నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో కలిసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్, ఉప్పు గల్లా శ్రీకాంత్ రెడ్డి, ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం జరుగుతుందని గవర్నర్ వద్దకు పంపిన సవరణ బిల్లులు పెండింగ్లో ఉండగానే జీవో నెంబర్ 9 తీసుకొచ్చారని ఫలితంగా హైకోర్టు జీవోను కొట్టివేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేవరకు బిజెపి ఆధ్వర్యంలో పోరాడుతామని వారు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని అన్నారు. సీఐ సంతోష్ కుమార్ ఎస్సై తిరుపతి పోలీస్ బందోబస్తు నిర్వహించి బంద్ లో పాల్గొన్న నాయకులకు, వ్యాపారులకు ప్రజలకు శాంతియుతంగా బంద్ ను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, మండల ఉపాధ్యక్షుడు అర్షం సుధాకర్ మాదిగ, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్, ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, దళిత బహుజన జిల్లా నాయకుడు మోరే ఐలయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.




# సంపూర్ణంగా స్వచ్ఛందంగా బంధు నిర్వహించిన నగర ప్రజలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బందులో హనుమకొండ ఆర్ట్స్ కళాశాలలో ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బందు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఉపదేశ సంగం నాయకుడు డాక్టర్ గడ్డం కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్న ఆలోచనతో చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టగా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించారని కానీ న్యాయస్థానంలో రిజర్వేషన్ అమలు విషయంలో స్టే విధించడం జరిగిందన్నారు. 42 శాతం రిజర్వేషన్ సాధించడం తమ అక్కని సాధించేవరకు ఉద్యమం కొనసాగిస్తామని కృష్ణయ్య అన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యా వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ వీరస్వామి మాట్లాడుతూ సామాజిక వ్యవస్థలో బీసీలు వెనుకబడి ఉన్నారని 42 శాతం రిజర్వేషన్ సాధిస్తేనే సమాజంలో ఆర్థికంగా సామాజికంగా నిలదొక్కుకోగలుగుతారని ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో రిజర్వేషన్ విధానాన్ని అమలు పరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు, ఉద్యోగస్తులు, తదితరులు పాల్గొన్నారు. నగరంలో విద్యాసంస్థలు, నగరంలో ప్రైవేట్ విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలు మొత్తం పాలు తీసుకుని పూర్తిగా బందును పాటించాయి. ఈ సందర్భంగా కొన్నింటి కార్యాలయాలు, విద్యాసంస్థలు పాక్షికంగా పనిచేశాయి, కానీ మొత్తం బందు గంభీరతతో కొనసాగింది. ఈ బందు పిలుపు మేరకు, నగరంలోని ప్రధాన ప్రైవేట్ విద్యాసంస్థలు, కాలేజీలు, స్కూల్స్, కోచింగ్ సెంటర్లు మొత్తం మూసివేయబడ్డాయి. హనుమకొండలో పలు ప్రాంతాల్లో వ్యాపారులు తమ షాపులు



మూసేసి, బందుకు మద్దతు ఇచ్చారు. వ్యాపారాలు, దుకాణాలు, రవాణా సౌకర్యాలు పాక్షికంగా మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రభుత్వ కార్యాలయాలు కూడా పాక్షికంగా పనిచేశాయి. ఈ బందు నేపథ్యంలో, బీసీ జేఏసీ నాయకులు ఈ ఉద్యమాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగించాలని రిజర్వేషన్ సాధించుకునే వరకు తమ పోరాటం సాగుతుందని ప్రకటించారు. "బీసీ వర్గాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. నావిడుదల కోసం మేము ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ, రిజర్వేషన్ సాధించడానికి సిద్ధంగా ఉన్నాం" అని వారు అన్నారు. ఈ బందుకు హనుమకొండ నగరంలోని వివిధ వర్గాల ప్రజలు కూడా మద్దతు తెలిపారు. ప్రజలు ఈ ఉద్యమానికి తమ మద్దతును ప్రకటించి, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# ప్రజల గొంతుక కామ్రేడ్ మద్దకాయల ఓంకార్

రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వరంగల్ నగరం అబ్బని కుంట రైతు సంఘ భవనంలో కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 17వ వర్ధంతి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషిస్తూ నల్గొండ జిల్లా నుండి నర్సంపేట ప్రాంతానికి ఇన్చార్జిగా వచ్చి రైతాంగానికి భూమిలేని నిరుపేదలకు వేల ఎకరాల పోడు భూమిని సాగు చేయించి దేశ ప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా సాగు లోకి తీసుకొచ్చి పేద ప్రజలకు జీవనం ఇచ్చినటువంటి వ్యక్తి కామ్రేడ్ ఓంకార్ అట్టి భూములకు ఈనాటి వరకు బూర్జువ ప్రభుత్వాలు రైతులకు హక్కుపత్రాలు ఇయకుండా అట్టి భూములు బలవంతంగా గుంజుకునే పరిస్థితి తీసుకొస్తుంది. ఓంకార్ ఐదు సార్లు నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో గలమెత్తి ఈ భూములను రైతులు సేద్యం చేసుకునే విధంగా పోరాడడం జరిగింది. ఈనాడు ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలపై రైతాంగ సమస్యలపై స్పందించకుండా రైతుల వద్ద నుండి భూములను గుంజుకునే భూములు కోల్పోయిన రైతులకు ఈనాటి వరకు నష్ట పరిహారం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న పరిస్థితులు ఉన్నాయి వీటిపై చట్టసభలలో ఏ ఒక్క ప్రజా ప్రతినిధి మాట్లాడడం లేదు దీనివలన పేదరికం మరింత ఏర్పడుతుంది ఆనాడు ఓంకార్ రైతాంగాన్ని ప్రజలను కూడా కదుతూ అనేకమైన పోరాటాలు నిర్మించడం జరిగింది దాని ఫలితమే రైతాంగానికి వేల ఎకరాల భూములు దక్కడం జరిగింది అట్టి హోక్కులు పొందాలంటే రైతంగం అంతా ఐక్యతగా ఉంటేనే హక్కులను సాధించుకోగలమని ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ ప్రజలను కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య జిల్లా కమిటీ సభ్యులు సిరుల రవీందర్, సోమిడి సాంబయ్య, మోకిడే పీరయ్య, తిరుపతి సుధాకర్ బరపటి రవీందర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ రాజకీయ డ్రామా

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది.

తమిళనాడులో జయలలిత 58 శాతం అమలు చేయలేదా.

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

బీసీ రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ ది రాజకీయ ప్రేమ మాత్రమేనని, అమలులో ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదని వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ స్పష్టం చేశారు. శనివారం బిసి రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు వరంగల్ నగరంలో శాంతియుతంగా బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది అంటూ ప్రశ్నించారు. బీసీ పై రేవంత్ రెడ్డి సర్కారుది కపట ప్రేమ అని విమర్శించారు. నాడు జయలలిత తమిళనాడు లో 9వ షెడ్యూల్ ప్రకారం 58% శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయలేదా అంటూ గంట నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే ప్రభుత్వం అసలు కుట్ర బయట పడిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. 42% రిజర్వేషన్ కల్పించే వరకు బీసీల పక్షాన మేము పోరాడుతామని రవికుమార్ హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ, చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డు పడటం అంటే సామాజిక న్యాయానికి, సహజ న్యాయానికి అడ్డుపడటమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని, రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని బంద్ కు అన్ని సహకరించిన అన్ని వ్యాపార, వాణిజ్య, విద్య రంగానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.




# అకాల మరణం చెందిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి కుటుంబానికి.

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, వరంగల్ సిటీ కాటన్

జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీ ఆర్థిక సాయం అందజేత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీ మూషం పృధ్వి కిరణ్ దురదృష్టావశాత్తు దివి. 30-12-2024 రోజున ప్రమాదానికి గురై మరణించినారు. అతని ఆకస్మిక మరణంతో ఇద్దరు చిన్న పిల్లలతో కకావికలమైన అతని కుటుంబానికి మానవతా దృక్పథంతో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, వరంగల్ సిటీ కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ తరఫున వారి పిల్లలు మూషం త్రైలోక్య 3 సం, రూ. 1,50,000/- మూషం కుషాల్ నందన్ 6 నెలలు రూ. 1,00,000/-లు మొత్తం రూ. 2,50,000/- లు వారి పిల్లల పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి ఫిక్స్ డిపాజిట్ బాండ్స్ ను రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, ఉప్పల శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వి. పద్మావతి, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్, కే. సురేఖ సమక్షంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, వరంగల్ ఉమ్మడి జిల్లా కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి వీరారావులు మరియు సిటీ కాటన్ ఇండస్ట్రీస్ యజమానులందరూ కలిసి మూషం పృధ్వి కిరణ్ భార్య శ్రీమతి మూషం నలిని కి ఈరోజు అనగా శుక్రవారం రోజున ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారికి ఫిక్స్ డిపాజిట్ బాండ్స్ అందజేయడం జరిగినది.



# కామారెడ్డిలో బీసీ బందు సక్సెస్

మరో తెలంగాణ ఉద్యమంల తలపించింది.

స్వచ్ఛందంగా మద్దతు తెలిపిన బీసీ కుల సంఘాలు..

బందులో పాల్గొన్న వాణిజ్య వ్యాపార సంస్థలు..

ఆల్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో బందు నిర్వహించారు...

బీసీల ఐక్యత ఏకం పోవడంతో ఉత్సాహంలో మునిగిపోయిన బీసీ నాయకులు.....

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

కామారెడ్డి %BC,JAC%,బంద్ లో బహుజన లెఫ్ట్ పార్టీ(%BLP)బహుజన లెఫ్ట్ ఫ్రంట్(%BLF)బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియ(%BLTU)సంఘంలు పాల్గొన్నారు, కామారెడ్డి పట్టణ కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో,రిజర్వేషన్లు భారత రాజ్యం 9,వ సేడ్యూల్లోపోందుపర్చలని,ఇచ్చిబంద్ఉదయం,5,గంటలనుండి,,రాష్ట్ర నాయకులు, రాష్ట్ర ప్రధా న కార్యదర్శి, యస్, సిద్దిరాములు,కులల పేద రేషన్ రాష్ట్ర నాయకులు, వడ్ల సాయి కృష్ణ,కామారెడ్డి జిల్లా నాయకులు, చౌకి ప్రసాద్,,కామారెడ్డి జిల్లా నాయకులు, శ్రీ నివాస్,బహుజన లెఫ్ట్ మహిళ సంఘం,జిల్లా అధ్యక్షురాలు, స్వప్న, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, గంగమణీ, లక్ష్మీ ,సంక్షేమ సంఘం అధ్యక్షులు, సాప శివ రాములు,కొత్త పల్లి మల్లన్న , ఐక్య వేదిక నాయకులు, సిద్దిరాములు,, తెలంగాణ ఉద్యమ నాయకులు, వేణు గోపాల్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు, మురళిదర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, ,బి,ఆర్,యస్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పోస్టుమాన్ సిబ్బందికి జాగృతి పత్రిక ఆత్మీయ సన్మానం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

జాగృతి తెలుగు జాతీయవాద వార పత్రిక ఆధ్వర్యంలో శనివారం రోజున కరీంనగర్ ప్రధాన తపాల కార్యాలయంలో పోస్టుమాన్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా జాగృతి పత్రిక బాధ్యులు , కార్యక్రమానిర్వాకులు మాట్లాడుతూ దేశ సేవలో ప్రతి వృత్తి ఒక సాధనమని, పోస్టుమాన్ సేవలు సమాజానికి అతి సమీపంగా ఉండే సేవలని తెలిపారు.జాగృతి పత్రికను సకాలంలో చందాదారులకు చేరవేయడంలో పోస్టుమాన్‌లు చూపిస్తున్న కర్తవ్య నిబద్ధత, సమయపాలన ప్రశంసనీయమన్నారు. గత రెండేళ్లుగా జాగృతి పత్రిక ఆధ్వర్యంలో తపాల సిబ్బందికి సేవా గౌరవం కొనసాగుతోందనీ, .వివిధ సందర్భాల్లో పోస్టుమాన్‌లకు రెయిన్‌కోట్లు, వాటర్ బాటిల్స్, గొడుగులు, టవల్స్ వంటి అవసరమైన వస్తువులు అందజేసి, వారి సేవలకు గౌరవం తెలుపుతున్నామని చెప్పారు. గత 77 సంవత్సరాల నుండి నిర్విరామంగా కొనసాగుతున్న జాగృతి పత్రిక ద్వారా అసలైన సమాచారాన్ని సమాజానికి అందించడంలో పోస్ట్ మెన్ ల భాగస్వామ్యం ఎప్పటికీ ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోస్ట్మాస్టర్ తిరుపతి, విభాగ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్,జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్, బట్టు వెంకటేష్, భూమ్ రావు, ఓరుగంటి విష్ణు, బాబురావు , పోస్ట్ మెన్ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం కమ్మరిపేట తండాకు చెందిన మాజీ సర్పంచ్ సూర్యనాయక్ కుమారుడు వివాహం శనివారం జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి ప్రభాకర్ రావు ప్రతాప్ రెడ్డి రాములు నాయక్ సంతోష్ మహేందర్ గొపు పర్షరాములు గంగాధర్ జగన్ నాయక్ తిరుపతి నాయక్ శివతేజ సాయి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# ఆర్డీవో మహేశ్వర్ జన్మదిన వేడుకలు...

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ నేతృత్వంలో నిర్వహించగా, వివిధ శాఖల ఉద్యోగులు, నాయకులు పాల్గొని ఆర్డీవో మహేశ్వర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ు"మహేశ్వర్ పరిపాలనలో నిబద్ధత, నిజాయితీకి ప్రతీక. ఆయన నాయకత్వం ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అనునిత్యం శ్రమిస్తూ, ఉద్యోగ సంఘాలకు వెన్నుముకగా నిలుస్తున్న ఆ అధికారి నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ మాట్లాడుతూ ు"ఆర్డీవో సహకారం, మార్గదర్శనం వల్ల కార్యాలయ వాతావరణం సానుకూలంగా మారింది. ఉద్యోగుల ఉత్సాహం మరింత పెరిగింది" అని పేర్కొన్నారు.తదుపరి ఆర్డీవో కే. మహేశ్వర్ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, "ఉద్యోగులు ప్రజాసేవలో అంకితభావంతో కొనసాగాలని" ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో, టీజీవో నాయకులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో



సరస్వతి, సబిత, నరేందర్, సుధాకర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, ఇరమల్ల శారద, బారి శ్రీనివాస్, రాజేశ్వరరావు, జగన్ గౌడ్, గిరిధర్ రావు, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్స్ వాహనదారుల అవగాహన సదస్సు

- కామారెడ్డి జిల్లా రవాణా శాఖ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

**నరసన్నపల్లి, అక్టోబర్ 18:**

జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నరసన్నపల్లి రవాణాశాఖ కార్యాలయంలో హార్వెస్టర్ వాహనదారుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో మూడు లక్షల ఎకరాలకుపైగా వరి సాగు జరుగుతుందని, రైతులకు వ్యవసాయ కూలీలు మరియు హార్వెస్టర్ వాహనదారుల సహకారం అత్యంత అవసరమని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. వరి కోత సమయాల్లో రైతులకు కనీస మద్దతు ధర లభించేందుకు హార్వెస్టర్ వాహనదారులు కొన్ని నియమాలు, ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు.జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హార్వెస్టర్ వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలను సక్రమంగా నిర్వహించుకోవాలని, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ చెక్ చేసుకున్న తర్వాతనే వాడుకోవాలని సూచించారు. అలాగే ఇతర జిల్లాలు లేదా రాష్ట్రాలకు హార్వెస్టర్లు తరలించేటప్పుడు అవసరమైన అనుమతులు, పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారి మధు మోహన్



మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలందరి సహకారం రైతులకు ఎల్లప్పుడూ ఉంటుందని, హార్వెస్టర్ వాహనదారులు కూడా రైతులతో సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు. అపక్వ పంటలను కోయకుండా, సమయానుసారంగా కోత పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (టెక్నికల్) ప్రసన్న, సుధారాణి, అమర్ ప్రసాద్, మునిసిపల్ అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్, నరేంద్ర, కార్తీక్ తదితర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్స్ వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు

రవాణా శాఖ అధికారి కే శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు..

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం రోజునరసన్నపల్లి,జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నరసన్నపల్లి రవాణాశాఖ కార్యాలయంలో హార్వెస్టర్ వాహనదారుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో మూడు లక్షల ఎకరాలకుపైగా వరి సాగు జరుగుతుందని, రైతులకు వ్యవసాయ కూలీలు మరియు హార్వెస్టర్ వాహనదారుల సహకారం అత్యంత అవసరమని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. వరి కోత సమయాల్లో రైతులకు కనీస మద్దతు ధర లభించేందుకు హార్వెస్టర్ వాహనదారులు కొన్ని నియమాలు, ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు.జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హార్వెస్టర్ వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలను సక్రమంగా నిర్వహించుకోవాలని, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ చెక్ చేసుకున్న తర్వాతనే వాడుకోవాలని సూచించారు. అలాగే ఇతర జిల్లాలు లేదా రాష్ట్రాలకు హార్వెస్టర్లు తరలించేటప్పుడు అవసరమైన అనుమతులు, పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారి మధు మోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలందరి సహకారం రైతులకు ఎల్లప్పుడూ ఉంటుందని, హార్వెస్టర్ వాహన దారులు కూడా రైతులతో సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు. అపక్వ పంటలను కోయకుండా, సమయానుసారంగా కోత పనులు చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (టెక్నికల్) ప్రసన్న, సుధారాణి, అమర్ ప్రసాద్, మునిసిపల్ అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్, నరేంద్ర, కార్తీక్ తదితర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.





# డిసిసి అధ్యక్ష పదవి కోసం 30 మంది దరఖాస్తు

అదృష్టం ఎవరికి వరుస్తుందో ?

బీసీల వైపు అధిష్టానం మొగ్గుచూపుతుందని

ఆశ భవులు ఎదురుచూపులు..

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ బాన్సువాడ,నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం కామారెడ్డి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా వివిధ సెల్స్ అధ్యక్షులతో మరియు దరఖాస్తులు పెట్టుకున్న 30 మందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారుఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోలడిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయికులు మహమ్మద్ ఇలియాస్ పాల్గొన్నారు.ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల మాట్లాడుతూజిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మండల అధ్యక్షులు ,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులుకుల సంఘాలు విద్యార్థి సంఘాలు సివిల్ సొసైటీస్ తో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది.జిల్లా మొత్తంలో 30 మంది దరఖాస్తులు చేసుకున్నారు ప్రతి ఒక్కరితో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది అందరి సూచనలు స్వీకరించడం జరిగింది మేము స్వీకరించిన



దరఖాస్తులు మరియు వారి అభిప్రాయాలను ఏఐసిసికి ప్రత్యక్షంగాను మరియు ఆన్లైన్లోనూ అందిస్తున్నాం.సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికిదేశవ్యాప్తంగా యువత, మహిళలు,అన్నగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది.కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుంది అని చెప్పారు.పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. యువకులు,విద్యావంతులు మరియు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం మాపర్యటన తర్వాత, నెల రోజుల లోపు నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయి.రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

# ఏఐటీయూసీ అనుభంద గ్రామపంచాయతి కార్మిక సంఘ ప్రథమ జిల్లా మహాసభ నిర్వహిణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని గుమ్మి. పుల్లయ్య భవన్ లో ఏఐటీయూసీ అనుభంద గ్రామపంచాయతి కార్మిక సంఘ ప్రథమ జిల్లా మహాసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి మహాసభ కు రాష్ట్ర గ్రామపంచాయతి కార్మిక సంగం అధ్యక్షులు నర్సింహా రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజం హాజరయ్యారు మహాసభ కు అధ్యక్షులు గా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ. వేణు అధ్యక్షతన, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు పర్యవేక్షణ లో నిర్వహించడం జరిగింది. అనంతరం సభ సంతాప తీర్మాణం లో ఇటీవల నూకలమర్రి లో ప్రమాదవశాత్తు మరణించిన గసికంటి. పోసయ్య కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సపాయికి సలాం అన్న నాయకులు వారి బ్రతుకులు మారడానికి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గత ప్రభుత్వం సుప్రీం కోర్ట్ తీర్పులను గౌరవించకుండా కెసిఆర్ మల్టీ పర్పస్ విధానం తీసుకు వచ్చి పెన్ను పట్టే వారిని కూడా పార పట్టేలా చేశారని వేతనాలు తగ్గించారని, దేశానికి సిపాయి ఎంతో గ్రామాలకు సపాయి అంతేనని అన్నారు. గ్రామపంచాయతీ లో మట్టి ఖర్చులు సైతం ఏఐటీయూసీ పోరాటం మూలంగానే వచ్చాయని, గ్రామపంచాయతీ లోని అన్నిరకాల ట్రాక్టర్, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలని క్లాత్ నూనె సబ్బులు శానిటైజ్ ఇవ్వాలని, 51 జీవో రద్దు చేసి, 61 జీవో ను అమలు చేయాలని 3-4నెలలు గడిచినా వేతనాలు వచ్చే పరిస్థితి లేదని లక్షలు తీసుకునే వారికి టెన్షన్గా వేతనాలు ఇస్తున్నారని కానీ తక్కువ వేతనం పొందే వారికి ధర్నాలు వేతనాల కోసం చేయాల్సి వస్తోందని, ట్రాక్టర్ డ్రైవర్ లకు సైతం డ్రైవింగ్ లైసెన్స్ ఉండేలా చూడాలని, కార్మికులకు అందరికి ఇన్సూరెన్స్ చేసేలా ఎంపీడీఓ లు, సెక్రెట్రిలు చర్యలు తీసుకోవాలని వారంతపు సెలవు దశల వారీగా వారం లో ఒక రోజు



పూర్తి సెలవు ఇవ్వాలని 8 గంటల పని విధానం అమలు చేయాలని జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని పేద ఎంపీ లకు 5రూపాయలకే టిఫిన్ వస్తోందని వారి వేతనాలు పెంచుకోవడానికి చట్టాలను మార్చిమరి పెంచు కుంటున్నారని ఏమ్మెల్యే లు సైతం అదే దారిలో వున్నారని, కార్మికులకు మాత్రం మల్టీ పర్పస్ విధానం తో గొడ్డలి పెట్టుగా మారి వేతనాలు తగ్గించారని కాంగ్రెస్ పార్టీ 20 నెలలైన తమ హామీలు నిలబెట్టుకోలేక పోయిందని కార్మికులందరు ఏకమై మల్టీపర్పస్ విధానం రద్దు జరిగేలా అసెంబ్లీలో తీర్మాణం చేసేలా పట్టుబట్టాలని అన్నారు. ఈఎస్ఐ పీఫ్ సౌకర్యాలు బోనస్ లు ఇవ్వాలని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని నాయకులు అన్నారు అనంతరం గ్రామపంచాయతీ కార్మిక సంఘం నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు జిల్లా కన్వీనర్ గా దుంద్రపెల్లి రవీందర్ సహాయ కార్యదర్శి సురువు. మొండయ్య కార్యదర్సులుగా కన్నం రజిత దుర్గయ్య కుడికందుల రమేష్ కోశాధికారి ఈసరి దేవయ్య ఎన్నికయ్యారు ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు కేవీ అనసూర్య పండుగ పోచమల్లు తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ(కేజీబీవీ) లో విద్యార్థులతో కలిసి ఫోక్సో పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం

## విద్యార్థులకు "గుడ్ టచ్" "బ్యాడ్ టచ్"ల మధ్య తేడాల గురించి అవగహన

## వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అడిషనల్ ఎస్పీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో విద్యార్థులతో కలిసి ఫోక్సో పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు "గుడ్ టచ్" మరియు "బ్యాడ్ టచ్"ల మధ్య తేడాల గురించి వివరించి వారికి అవసరమైన జాగ్రత్తలు చర్యలు తీసుకోవడం ఎలా అన్న అంశాలపై సున్నితంగా అవగాహన కల్పించారు అంతేకాక కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో అనుసంధానాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్ కూడా పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా మారేలా ప్రేరణాత్మక సందేశం అందించారు ఇచ్చట కేజీబీవీ ఎస్ఓ టీచర్స్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బిసి బంద్‌కు ఎల్లారెడ్డి బీసీ సంగం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా సంపూర్ణ మద్దతు:

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బిసి సంఘాలు 2025 అక్టోబర్ 18న (శనివారం) తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ బంద్‌కు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ గసంపూర్ణ మద్దతు కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ సంగం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి బీసీ సంగం పూర్తి మద్దత్తు సంఘీభావం ఉంటుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ ల విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు బీసీలకు 42% రేజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం రాజకీయాలు ఎన్నికల వరకే . రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉంది. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు . బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీసీ సంగం నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు మరియు బీసీ రిజెసర్వేషన్ అయ్యో వరకు ఊరుకునేది లేదు అన్ని బీసీ నాయకులు చెప్పడం జరిగింది అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు మదన్ మోహన్ అన్న గారు మద్దత్తు ప్రకటించిన సందర్భంగా వారికీ బీసీ సంఘాల నాయకుకు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలుపుడం జరిగింది.



# బీసీల రాష్ట్ర బంద్‌కు నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ నాయకుల సంపూర్ణ మద్దతు రహదారిపై బైఠాయింపు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్లో

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.

బీసీ ల హక్కుల సాధన మరియు డిమాండ్ల నెరవేర్పు కోసం రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన బంద్ (రాష్ట్ర బంద్) కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బీసీల బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో బైఠాయించి నిరసన తెలిసినారు. బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో అన్యాయం జరుగుతోందని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మాట్లాడుతూ, బీసీ వర్గాలకు దక్కాల్సిన రిజర్వేషన్లు, సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, తక్షణమే బీసీ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ బంద్ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తో పాటు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటంచేశారు.



# బీసీ జేఏసీ పిలుపు మేరకు అఖిలపక్షం మద్దతుతో వేములవాడ బంధు విజయవంతం

## వేములవాడ బీసీ సంఘాల జెఏసి నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అమల్లో ,బీసీ వ్యతిరేకులు బీసీలపై పగతో, కక్షకట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోర్టుల ద్వార,కేంద్రంలో అడ్డు పడుతూ,రిజర్వేషన్లు అమలు కాకుండా,స్థానిక ఎన్నికలు జరుగకుండా అడ్డుపడుతున్నారని,ప్రభుత్వం జీవో 9 తో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికల షెడ్యూల్ను నోటిఫికేషన్ ను జారి చేస్తే రెడ్డి జాగృతి బీసీ సంఘాలు జేఏసీ గా ఏర్పడి అఖిలపక్షం మద్దతుతో బంధుకు ఇచ్చిన పిలుపుకు,పట్టణ వ్యాపారులు,హెూటల్ యజమానులు,చిరు వ్యాపారులు,బస్సులు స్వచ్ఛందంగా బంధు పాటించి,బంధును విజయవంతం చేశారు బంధులో బీసీ నేతలు, జేఏసీ నేతలు,అఖిలపక్షం నేతలు పాల్గొని పట్టణంలోని బ్రిడ్జి నుండి జాత్రా గ్రౌండ్ మీదుగా అంబేద్కర్ విగ్రహం నుండి బద్దిపోచమ్మ దేవాలయం మీదుగా తెలంగాణ చౌక్ వద్ద ధర్నా నిర్వహించి కోరుట్ల బస్టాండ్ నుండి తిప్పాపురం బస్టాండ్ వరకు సైకిల్ మోటార్ ర్యాలి నిర్వహించి,బీసీల ఐక్యత వర్ధిల్లాలని బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా , శాస్త్రీయంగా అమలు చేయాలని నినాదాలు ఇస్తూ, తిప్పాపురం బస్టాండులో రాస్తారోకో నిర్వహించి బీసీలకు జరుగుచున్న అన్యాయం గురించి పలువురు బీసీ నేతలు ప్రసంగించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు కావస్తున్నప్పటికి బీసీలకు స్వాతంత్ర్య,రాజ్యాంగ ఫలాలు అందకపోవడంతో,బీసీలు రాజకీయంగా,ఆర్తికంగా,సామాజికంగా,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో వెనుకబడిపోతున్నారని,రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీల వాటా,కేటాను కేటాయించాలని,ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో బీసీలు 57.6 శాతం ఉన్నారని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని,57.6 శాతమున్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకై అసెంబ్లీలో, శాసనమండలిలో రాజకీయాలకు అతీతంగా ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ,బీసీ వ్యతిరేకులు బీసీలపై పగతో, కుట్రలతో, కుతంత్రాలతో కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ,కోర్టుల ద్వార రిజర్వేషన్ల అమలుకు,ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు ఏర్పరచారని,9 శాతం లేని అగ్రకుల పేదలకు 10 రోజుల్లో %జుఔూ% రిజర్వేషన్లను10 శాతం కల్పిస్తూ కేంద్రం ఆమోదిస్తే తప్పు లేదా అని,57.6 శాతమున్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే తప్పేలా అవుతుందని బీసీ నేతలు, జేఏసీ నేతలు, అఖిలపక్షం నేతలు పొలాస నరేందర్ ఎన్. తిర్మల్ గౌడ్,బొజ్జ కనుకయ్య బత్తుల మహేందర్ యాదవ్ సాగరం వెంకట స్వామి కూరగాయల కొమురయ్య, ఇప్పపూల అజయ్ రామతీర్థపు రాజు మారం కుమార్ కొండ కనుకయ్య పిన్నింటి హన్మాండ్లు ఛాకినాల అంజయ్య, కడార్ల రాములు, ఆవునూరి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.నేటి బంధు పిలుపుకు స్పందించి,స్వచ్ఛందంగా బంధు పాటించి విజయవంతం చేసిన వ్యాపారస్తులకు,వానిజ్య సంస్థలకు పాఠశాల యాజమాన్యాలకు పలువుకి,బంధులో పాల్గొని సంపూర్ణంగా బంధు విజయవంతంకృషి చేసిన బీసీ నేతలకు బీసీ జేఏసి అఖిలపక్షం ధన్యవాదాలు తెలిపినారు. కార్యక్రమాల్లో ఇల్లందుల వెంకటేష్, నిమ్మ షెట్టి విజయ్,జోగిని శంకర్ నేదురి బాబు, మల్లారం దేవయ్య,అన్నారపు ఇస్తారి, ఎల్ల దేవరాజు,ఉయ్యాల భూమయ్య, కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్,తుం రాజు ముద్రకోలా హేలపతి, ముద్రకొల నర్స య్య ముద్రకొలు గణేష్ లతో పాటుగా సుమారు 100 మంది బీసీ నేతలు పాల్గొన్నారు.



# బహుజన్ సమాజ్వాద్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

బీసీ బందు కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బహుజన్ సమాజ్ పార్టీ మాలోత్ హరిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది బహుజన్ సమాజ్ పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో బీసీ బందుకు సంపూర్ణ మద్దతు పలకడం జరిగింది స్వతంత్రం వచ్చిన నాటినుండి ఇప్పటివరకు అగ్రవర్ణాల్లో ఉన్న పెత్తందారులు బిసి సమాజానికి తీరని అన్యాయం చేస్తా ఉన్నారు కానీ బిసి సమాజం అగ్రవర్ణాల యొక్క పెత్తనం పసి కట్టడం లేదు కాబట్టి ఈ రోజైనా బీసీ సమాజంలో ఉన్న నాయకులందరూ బానిసలుగా కాకుండా నాయకులుగా కావాలని బహుజన సమాజ్ పార్టీ కామారెడ్డి కార్యాలయంలో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది దీంట్లో భాగంగా మనోవర్ కాన్సిరాం 1984లో ఏప్రిల్ 14న బీసీ వర్గాల కోసమే బహుజన సమాజ్ పార్టీని స్థాపించడం జరిగింది కానీ అప్పటినుండి ఇప్పటివరకు బీసీ వర్గాలు అగ్రవర్ణాల యొక్కఆలోచన విధానాన్ని పసిగట్టడం లేదు కాబట్టి ఇప్పటికైనా బహుజన సమాజం మొత్తం చైతన్యవంతులై రాజ్యాధికారంలో మనం ముందుకు పోయి పంచాయతీ ఆఫీసు నుంచి పార్లమెంట్ వరకు కూడా మన నాయకత్వం ఉండాలని మనోవర్ కాన్సీరామ్ 1984 లోనే చెప్పడం జరిగింది బహుజన్ సమాజ్ పార్టీ మాన్యవర్ కాన్సిరాం గారు 1992 సంవత్సరంలో మండల కమిషన్ ఏర్పాటు చేసి బీసీ సమాజానికి విద్య ఉద్యోగ రంగాలలో 27% రిజర్వేషన్ తీసుకురావడం జరిగింది తెలంగాణలో బహుజన్ సమాజ్ పార్టీ 2023 ఎమ్మెల్యే ఎన్నికలలో బీసీ సమాజానికి 52 ఎమ్మెల్యేలు టికెట్లు ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు మిగతా ఏ పార్టీలు కూడా 52 సీట్లు కేటాయించలేదు బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే ఇవ్వగలిగింది ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అన్ని రంగాలలో అన్ని సీట్లు కేటాయిస్తుంది మిగతా ఏ పార్టీలు కూడా కేటాయించవు బీసీ సమాజానికి 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ బె షరతుగా డిమాండ్ చేస్తా ఉన్నాం ఇందులో పాల్గొన్నవారు కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ కొకొండ రాజేందర్ గారు, కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ ఈసిరికాయల సాయిలు, కామారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు నత్తి జీవన్, ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మర్లు సాయిబాబా, ఎల్లారెడ్డి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కుసుల కంటి సాయిలు, కామారెడ్డి అసెంబ్లీ కోశాధికారి భానోత్ పిర్యా నాయక్, భూక్య నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన

## పాక్స్ వైస్ చైర్మన్ మత్తమాలప్రశాంత్ గౌడ్

## గౌడ సంఘం నాయకులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఈనెల 24న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని %-% చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహెూత్సవానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఎల్లారెడ్డి గౌడ సంఘం కులస్తులు గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి మొదటి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపనతో పాటు బ్రాహ్మణ పురోహితులతో పూజా కార్యక్రమాలు, ఎల్లమ్మ తల్లి బోనాలు, పోతరాజుల విన్యాసాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గౌడ సంఘం కులస్తుల ఆహ్వానం మేరకు ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, బాలకిషన్ బాలకిషన్, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, శ్యామ్ గౌడ్, కిషన్ గౌడ్, నారా గౌడ్, సిద్ధా గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై ఆరబోసిన మక్కలపై బైక్? అదుపుతప్పి వ్యక్తి మృతి

## మక్కలపై అదుపు తప్పిన బైక్?.. ఒకరి మృతి



రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలపై బైక్? అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన తాడ్వాయి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చందాపూర్ గ్రామానికి చెందిన పైడి చిన్న గంగారెడ్డి(60) బైక్?పై తాడ్వాయికి బయలుదేరాడు. గ్రామ శివారులో రహదారిపై మొక్కజొన్న కుప్పలు ఉండటంతో వాటిని తప్పించబోయి బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన గంగారెడ్డిని జీజీహెచ్?కు తరలించగా అప్పటికే మృతి చెందాడు. వైద్యులు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన బతకలేదు. రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర రైతులకు గతంలోనే విజ్ఞప్తి చేశారు. అయినా రైతులు మాత్రం ధాన్యం ఆరబోసేందుకు సరైన స్థలాల్లేక రోడ్లపైనే ధాన్యం ఆరబోస్తున్నారు. రోడ్లపై ధాన్యం కుప్పలతో ప్రమాదాలు సంభవించి ప్రాణాలు పోయే ప్రమాదముందని ఎస్పీ సూచించారు.

# పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం..

రాష్ట్రంలో మొదటిసారిగా 428 యూనిట్ల రక్తాన్ని సేకరించిన మొదటి పోలీస్ స్టేషన్ గా జీడిమెట్ల..పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం యొక్క ఉద్దేశం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలని మరియు పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని,రక్తదానం చేసిన వారందరికీ హెల్మెట్లను అందజేశామని రక్తదానం పైన అవగాహననే కాకుండా,ట్రాఫిక్ నిబంధనలను పైన అవగాహన కల్పించడం జరిగింది. దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో 428 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో రక్తాన్ని ఏ పోలీస్ స్టేషన్లో సేకరించడం జరగలేదని ఇదే ప్రథమమని,దీనికి ఎంతగానో సహకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ కు,పోలీసు సిబ్బందికి,హెల్మెట్ల ను,అన్నదానానికి సహకరించిన దాతలకు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ, ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు శైలేందర్ లు పాల్గొనడం జరిగింది.



# ఎర్రోళ్ల శ్రీనివాస్ ను పరామర్శించిన చల్మెడ

## వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి శనివారం సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వెళ్ళి ఎర్రోళ్ల శ్రీనివాస్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట నాయకులు నిమ్మశెట్టి విజయ్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.





# వేములవాడ లో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం**

**నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్లు, పలు పనుల తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్నాఆ రోడ్లు ఇప్పటికి ప్రారంభించని పనులు, సిఆర్ఆర్ ఎంఆర్ఆర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు ఈ సమావేశంలో ఈఈలు సుదర్శన్ రెడ్డి లక్ష్మణ్ రావు డిఈలు పనవన కుమారి సత్యనారాయణ విష్ణు వర్ధన్ ఏఈలు తదితరులు ఉన్నారు.



# బంధు లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ - ఆది శ్రీనివాస్

**బస్ డిపో ముందు బైఠాయించి కాంగ్రెస్ పార్టీ నాయకులతో**

**కలిసి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా వేములవాడలో కొనసాగుతున్న బంద్ బైక్ వెళ్ళి స్వయంగా పరిశీలిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ తెల్లవారుజామున నుండే డిపో నుండి బస్సులు బయటకు వెళ్లకుండా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడ లేకపోతున్నారని ప్రశ్నించారు బీజేపీ ఎంపీలు ఇక్కడ "సై" అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక "నై" అంటున్నారని తీవ్రంగా విమర్శించారు బీసీ బిడ్డల నోటివద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని హెచ్చరించారు అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారులి



# శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి వారి ధర్మ విజయ యాత్ర ను విజయవంతం చేయండి

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో 19 మరియు 20 తేదీల్లో ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి సోమవారం సాయంత్రం 03:00 గంటల వరకు శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి వారు వేములవాడ వస్తున్నారు స్వామి వారి కార్యక్రమంలో భక్త జనులు పెద్ద ఎత్తున తరలిరావాలి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి ఆదివారం సాయంత్రం 06:00 గంటలకు తెలంగాణ చౌరస్తా వద్ద నుండి స్వామి వారికి ఘనంగా స్వాగతం పలకాలి వేములవాడ పట్టణంలోని ప్రముఖులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు అన్ని కుల సంఘాల పెద్ద ఎత్తున తరలిరావాలి ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్ పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# - తాసిల్దార్ కు పాత్రికేయులు మెమోరండం

డుంబ్రిగుడ: నీలగిరి వార్త (ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యం రాకెట్ సాక్షి పత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో తట్టుకోలేక సాక్షి పత్రిక ఎడిటర్ ధన సంజయ రెడ్డిపై ఇతర జర్నలిస్టులపై రాష్ట్ర పోలీసులు అక్రమ కేసులు బనయించడానికి నిరసిస్తు మండలంలోని శనివారం డుంబ్రిగుడ ప్రేస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ త్రివేణికు మెమోరండంతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉత్తరాంధ్ర సూర్య పత్రిక చిఫ్బ్యూరో ఒలేసి ప్రసాదావు, డుంబ్రిగుడ పాత్రికేయులు శెట్టి గోపాల్, సినియార్ విలేకరి కోటేశ్వరరావు, అర్జున్, నవసూర్య, సాంబామూర్తి పాల్గొన్నారు.



# వాలీబాల్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థికి రామచంద్రారెడ్డి కాంగ్రెస్ నాయకుల అభినందన సన్మానం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది

ఎల్లారెడ్డి నియోజకవర్గనాగిరెడ్డిపేట్ వాలీబాల్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి (స్టేట్ సెలక్షన్) ఎంపికైన నాగిరెడ్డిపేట్ మండలానికి చెందిన విద్యార్థిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించే కార్యక్రమంలో రామచంద్రారెడ్డి తో పాటు నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు మరియు యోజన విభాగం (యూత్ కాంగ్రెస్) నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ , చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరమని అన్నారు. వాలీబాల్‌లో ఈ విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం మండల ప్రజలందరికీ గర్వకారణమని ప్రశంసించారు. విద్యార్థి భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ఆడి, మన ప్రాంతం పేరును మరింత పెంచాలని ఆకాంక్షించారు.మండల కాంగ్రెస్ నాయకుల మాట:మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువజన విభాగం నాయకులు



మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడం తమ బాధ్యత అని, ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు.అనంతరం, నాయకులందరూ కలిసి విద్యార్థికి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు మద్దతుగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు నేడు తలపెట్టిన రాష్ట్ర బీసీ బంద్ కు మద్దతుగా వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు విధులు బహిష్కరించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ రాష్ట్ర జనాభా ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేయడం న్యాయబద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, నాగుల సత్యనారాయణ, పిట్టల మనోహర్ ,కోళ్ల శ్రీనివాస్, కిషోర్ రావు, పర్లపల్లి అంజయ్య, పెంట రాజు, జంగం అంజయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, పంపరి శంకరయ్య ,కనపర్తి రాజశేఖర్, జనార్ధన్, గుడిపల్లి మహేష్, ప్రశాంత్, అజయ్, మల్లేశం మహిళా న్యాయవాది పావని పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రులను ఆహ్వాన పత్రిక అందజేసిన

**- గౌడ సంఘం కులస్తులు - పాక్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్.**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఈనెల 24న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని %-% చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనాల్సిందిగా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క,వాకిటి శ్రీహరి లకు ఆహ్వాన పత్రికను ఎల్లారెడ్డి గౌడ సంఘం కులస్తులు అందజేశారు. శనివారం హైదరాబాదులోని పొన్నం ప్రభాకర్ నివాసంలో కలిసి మంత్రులకు ఆలయ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపనతో పాటు బ్రాహ్మణ పురోహితులతో పూజా కార్యక్రమాలు, ఎల్లమ్మ తల్లి బోనాలు, పోతరాజుల విన్యాసాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మంత్రులకు ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, బాలకిషన్, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, కిషన్ గౌడ్, నారా గౌడ్, సిద్ధా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి: ఎల్లారెడ్డిలో ముదిరాజ్ సంఘం బంద్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

బలహీన వర్గాల (బీసీ)లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు ఎల్లారెడ్డి పట్టణంలో సంపూర్ణ మద్దతు లభించింది. శనివారం నాడు ఎల్లారెడ్డి పట్టణంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఈ బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముదిరాజ్ సంఘం నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మండల అధ్యక్షుడు ప్యాలాల రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.'హక్కుల సాధనకే ఈ పోరాటం':రాములు మాట్లాడుతూ, "బీసీల హక్కులు, వారి భవిష్యత్తు కోసం ఈ పోరాటం తప్పనిసరి. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది" అని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు తమ పోరాటాన్ని విరమించేది లేదని, భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.బంద్ కారణంగా పట్టణంలోని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతపడగా, ముదిరాజ్ సంఘం నాయకులు ముఖ్య కూడళ్లలో బైఠాయించి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘంతో పాటు ఇతర బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.



# వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన 'ప్లాస్టిక్ సర్జరీ' ఆపరేషన్: విజయవంతం

**- ఆర్థో వైద్యుడు డా.అనిల్ ఆధ్వర్యంలో చర్మం అతికించే శస్త్ర చికిత్స పూర్తి**

**జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు డా.పెంచలయ్య..**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా ?వేములవాడ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి మరొక అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ వైద్య సేవల్లో తన స్థాయిని పెంచుకుంది సాధారణంగా పెద్ద ఆసుపత్రులలో ప్లాస్టిక్ సర్జన్ల పర్యవేక్షణలో మాత్రమే జరిగే ప్లాస్టిక్ సర్జరీ (స్కిన్ గ్రాఫ్టింగ్) ఆపరేషన్‌ను ఇక్కడ విజయవంతంగా పూర్తి చేశారు ?ఆసుపత్రి సూపరింటెంట్ డా పెంచలయ్య ప్రోత్సాహంతో ఆర్థో వైద్య నిపుణులు డా.అనిల్ ఈ అరుదైన ఆపరేషన్‌ను నిర్వహించారు నరసింహాచారి అనే వ్యక్తి కాలికి అయిన గాయానికి చర్మం పూర్తిగా పాడైపోవడంతో ఆయన శరీరంలోని వేరే చోటు నుండి చర్మాన్ని తీసి, దెబ్బతిన్న గాయానికి అతికించడం జరిగింది. ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహణలో మత్తు వైద్యులు డా. తిరుపతి కీలక సహకారం అందించారు హైదరాబాద్ లాంటి నగరాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే ప్లాస్టిక్ సర్జన్ల ఆధ్వర్యంలో జరిగే ఇటువంటి శస్త్ర చికిత్స, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఆర్థో వైద్యుడి పర్యవేక్షణలో జరగడం విశేషం. ?ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా ఆసుపత్రి సూపరింటెంట్ డా. పెంచలయ్య, డా. అనిల్ డా. తిరుపతితో పాటు ఈ ప్రక్రియలో పాల్గొన్న ఆపరేషన్ థియేటర్ సిబ్బంది మరియు ఇతరులను అభినందించారు.

**24 గంటల్లో 20కి పైగా ఆపరేషన్లు**

?ఈ అరుదైన శస్త్రచికిత్సతో పాటు, గత 24 గంటల్లో వేములవాడ ఆసుపత్రిలో మొత్తం 20 ఆపరేషన్లు నిర్వహించినట్లు డా. పెంచలయ్య తెలిపారు వీటిలో 2 సాధారణ కాన్పులు 8 ఆపరేషన్ కాన్పులు 5 ఆర్థోపెడిక్ ఆపరేషన్లు మరియు 5 జనరల్ సర్జరీలు ఉన్నాయి. ?సిరిసిల్ల జిల్లా ప్రజలు వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉన్న మెరుగైన వైద్య సౌకర్యాలను అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలను విరివిగా వినియోగించుకోవాలని సూపరిండెంట్ డా. పెంచలయ్య ఈ సందర్భంగా కోరారు

# మెనూ అమల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.. డిడి పరిమళ..

డుంబ్రిగుడ : నీలగిరి వార్త (ప్రతినిధి)

మెనూ అమల్లో చార్ట్ ప్రకారమే మెనూ పెట్టాలని, మెనూ అమల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని గిరిజన సంక్షేమ శాఖ డిడి పరిమళ హెచ్చరించారు.మండలంలోని కిల్లోగూడ గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని డిడి పరిమళ శనివారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థులు ఉండే వసతి గదులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న మరుగుదొడ్లను విద్యార్థులు ఉపయోగించుకోవాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని చెప్పారూ. ఈ కార్యక్రమంలో ఎ టి డబ్ల్యుఒ రమణ, ప్రధానోపాధ్యాయుడు ఎల్ వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నయ పంటలపై ప్రోత్సహనిద్దాం ఎస్సైకె.పాపినాయుడు.

డుంబ్రిగుడ: నీలగిరి వార్త (ప్రతినిధి)

గంజాయి సాగుకు బదులుగా ప్రత్యామ్నయ పంటలకు ప్రోత్సహనిద్దామని ఎస్సైకే.పాపినాయుడు చెప్పారు. మండల కేంద్రంలోని కిడారి సామాజిక భవనంలో పోతంగి పంచాయతీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో గంజాయి పండించవద్దు పరివర్తన కార్యక్రమంతో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారుల భాగస్వామంతోనే గంజాయి నిర్మూలనకు కృషి చేద్దామన్నారు. గంజాయి సాగు, రవాణా చట్ట విరుద్ధమన్నారు. యువత-గంజాయి, మత్తు పదార్థాల జోలికెళ్లకుండా ఉన్నత చదువులకు దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు గీత, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, మాజీ ఎంపీపీ దన్నెరావు, స్వామి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

